Whatsapp No: 9440662699
www.rajadhanivartalu.com facebook.com/rajadhaniv
RNI No. APTEL 2015/ 66622




# రాజధాని వార్తలు

Voice of Voiceless




అమరావతి సంపుటి : 2 సంచిక 39, పేజీలు 8 రూ. 2/- ఆంధ్రప్రదేశ్ ' రాజధాని' తొలి తెలుగు వార పత్రిక సోమవారం 19- ఆదివారం 25, జూన్ 2017

మహాసభలకు , సమావేశాలు, పండుగలకు సాక్షీభూతంగా నిలచిన స్వరాజ్య మైదానం దాని ప్రాభల్యాన్ని కోల్పోవడం నగరవాసులను కలవరపెడుతోంది. గతేడాది నుంచి గ్రౌండు చుట్టూ రేకులు నిల్పి ఆటపాటలకు, చోటులేకుండా చేయడంతో పరిసర ప్రాంత పిల్లలు అగ్గిపెట్టె ఇళ్లల్లో మగ్గిపోతున్నారు. సభలు, సమావేశాలకు వేదిక లేకుండా పోయింది. ఇటువంటి చారిత్రక, వారసత్వ సంపదను చైనా కంపెనీకి కట్టబెట్టేందుకు పాలకులు చేస్తున్న ప్రయత్నాలపై నగర వాసులు మండిపడుతున్నారు. నగరానికి వారసత్వ సంపదగా ఉన్న స్వరాజ్య మైదానాన్ని కాపాడుకునేందుకు న్యాయ పోరాటానికి సిద్ధమవుతున్నారు.



# 'స్వరాజ్'కు స్వతంత్ర్యం కావాలి

**రావా డెస్క్ :** విజయవాడ నగరానికి నడిబొడ్డున ఉన్న స్వరాజ్య మైదానాన్ని 'సిటీస్క్వేర్' పేరుతో చైనా కంపెనీకి కట్టబెట్టాలని పాలకులు నిర్ణయించడంపై ప్రజలు, ప్రజా సంఘాల నుంచి నిరసన వ్యక్తమవుతోంది. ప్రజల మనోభావాలతో సంబంధం లేకుండా సిటీ స్క్వేర్ నిర్మాణానికి అనుకూలంగా నగరపాలక సంస్థ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ క్రమంలో సుమారు 26 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న రూ.1.200 కోట్ల విలువైన స్వరాజ్య మైదానాన్ని విదేశీ కంపెనీలకు అప్పగించకుండా కాపాడుకునేందుకు ప్రజలతో కలిసి ఉద్యమాన్ని ఉద్ధృతం చేసేందుకు పలు ప్రజా సంఘాలు, విపక్షాలు సిద్ధమయ్యాయి.

నిజానికి స్వరాజ్య మైదానం స్థలం జలవనరుల శాఖకు చెందినది. దీనిలో ఇప్పటికే రైతుబజార్,కృష్ణవేణి మహిళా పాలిటెక్నిక్ కళాశాల, ఫైర్ స్టేషన్,ఇరిగేషన్ డివిజన్ కార్యాలయాలు ఉన్నాయి. దీంతో ప్రస్తుతం 10.33 ఎకరాల స్థలం మిగిలి ఉంది. ఈ స్థలంలోనే తరచూ సభలు, సమావేశాలు జరుగుతూ ఉంటాయి. సెలవుల్లో నగరంలోని అన్ని ప్రాంతాల పిల్లలు ఇక్కడికి వచ్చి ఆడుకుంటారు. నగర వాసులకు పలు రకాలుగా ఉపయోగపడుతున్న ఈ స్థలాన్ని ఖాళీ చేయించి, పక్కనే ఉన్న స్టేట్ గెస్ట్‌హౌస్

- మిగతా 2 లో

5 లో


## విశ్వంభరుడి మహాభినిష్క్రమణ

## రంజాన్ వేళలు

| తేది | వారం | సెహ్రీ | ఇఫ్తార్ |
|---|---|---|---|
| 19-జూన్-17 | సోమవారం | 4.11ఉ॥ | 6.46సా॥ |
| 20-జూన్-17 | మంగళవారం | 4.11ఉ॥ | 6.46 సా॥ |
| 21-జూన్-17 | బుధవారం | 4.11ఉ॥ | 6.47సా॥ |
| 22-జూన్-17 | గురువారం | 4.11ఉ॥ | 6.47సా॥ |
| 23-జూన్-17 | శుక్రవారం | 4.11ఉ॥ | 6.47 సా॥ |
| 24-జూన్-17 | శనివారం | 4.12ఉ॥ | 6.47 సా॥ |
| 25-జూన్-17 | ఆదివారం | 4.12ఉ॥ | 6.48 సా॥ |

# ప్రైవేటు విద్యాసంస్థల దోపిడీ

## భయపడుతున్న తల్లిదండ్రులు




**విజయవాడ/ గుంటూరు :** ప్రభుత్వపాఠశాలలు నానాటికీ తీసికట్టుగా మారడంతో ప్రైవేటు విద్యాసంస్థలు పాడింది..పాట..ఆడింది ఆటగా కొనసాగుతున్నాయి. చాలా ప్రభుత్వపాఠశాలల్లో పరిసరాల పరిశుభ్రత లేకపోవడం, నిర్మాణాలు కూలిపోయి, ప్రభుత్వం ఉపాధ్యాయుల నియామకాలు జరగక పోవడంతో ప్రైవేటు విద్యా సంస్థలు ఫీజుల దోపిడీకి తెరలేపాయి.ఒక వైపు ప్రభుత్వం ఫీజుల నియంత్రణకు అవసరమైన చర్యలు తీసకుంటామని చెబుతున్నప్పటికీ, ప్రైవేటు విద్యా సంస్థలు మాత్రం తాము అనుకున్న విధంగా ఫీజులను వసూలు చేస్తున్నాయి. విద్యాహక్కు చట్టం ప్రకారం ఏ తరగతి ఏ మెరకు ఫీజును వసూలు చేయాలన్న దానిపై ప్రభుత్వం ఒక టెబుల్‌ను నిర్ణయించింది. కాని దీనిని ఏ ప్రైవేటు పాఠశాల యాజమాన్యం పాటిస్తున్న దాఖలా కనిపించడం లేదు. నగరం లోని ఒక ప్రముఖ విద్యా సంస్థ కేవలం 3వ తరగతికి ఫీజు రూపంలో మాత్రమే దాదాపు రూ.25 వేలు వసూలు చేస్తుందంటే ఫీజుల దోపిడీ ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. మరి ఇంత ఫీజును వసూలు చేస్తున్నా, అందులో ఏమైనా ప్రత్యేక వసతులు ఉన్నాయా? అంటే అదీ లేదు. ఒక క్లాసుకు సహజంగా 30 మంది విద్యార్థులకు మించి ఉండకూడదు. కాని కొన్ని పాఠశాలల్లో వీరి సంఖ్య 50 కూడా దాటిపోతోంది. విద్యార్థులు ఆడుకోవడానికి ఆటస్థలం అనేది నేడు పూర్తిగా కనుమరుగైంది. విద్యాసంస్థలు కేవలం విద్యబోధించి వారిపై వత్తిడి తీసుకువచ్చే విద్యా విధానం వారిపాలిట శాపంగా మారుతోంది. గత్యంతరం లేని పరిస్థితుల్లో తల్లిదండ్రులు ప్రైవేటుకు మొగ్గుచూపుతున్నారు. ప్రైవేటు పాఠశాలల్లో పుస్తకాలు, స్కూలు డ్రస్సు, బూట్లు అన్నీ వారే అమ్ముతూ స్కూలు యాజమాన్యాలు సేల్స్‌మెన్స్‌కంటే ఎక్కువ వ్యాపారాలు చేస్తున్నారు. సీబీఎస్‌ఈ బోర్డు పుస్తకాలతో సహా ఏ ఇతర విద్యార్థుల పరికరాలు పాఠశాలల్లో అమ్మకాలు జరపవద్దని ఆదేశాలు జారీ చేసినా ఏ విద్యాసంస్థ పట్టించుకోవడం లేదు. ప్రభుత్వాలు పాఠశాలల పునరుద్ధరణకు , నాణ్యమైన విద్యను ప్రజలందరికీ అందించగలిగిన రోజునే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని విద్యావేత్తలు చెబుతున్నారు.

# రోగులపై జీఎస్‌టీ పిడుగు

### 2.29 శాతం పెరగనున్న ఔషధ రేట్లు



**న్యూఢిల్లీ :** కేంద్రప్రభుత్వం రోగుల జీవితాల్లో వెలుగులు నింపాల్సిందిపోయి వారి బ్రతుకులను మరింత దుర్భరం చేస్తోంది. వస్తు సేవల పన్ను(జీఎస్‌టీ) మరో 17 రోజుల్లో అమల్లోకి రానుండగా, అత్యవసర ఔషదాల ధరలు 2.29 శాతం మేర పెరగనున్నాయన్న వాస్తవం ఇపుడు అన్ని వర్గాల వారినీ కలవర పెడుతోంది అయితే, జీఎస్‌టీ సవరించిన తరువాత ఇన్సులిన్ మీద విధించిన జీఎస్‌టీ పన్ను రేటు 12 శాతం నుంచి ఐదుశాతానికి దిగింది. ఔషదాల మీద ప్రస్తుతం వసూలు

- మిగతా 7 లో

# విపత్తు నివారణ ప్రణాళిక

**రా.వా. అమరావతి :** రాష్ట్రంలో రుతుపవనాలు ప్రవేశించి భారీ వర్షాలు పడటంతో లంకప్రాంతాలు, సీమలలో ఉండే ప్రజలకు భారీవర్షాలు, పెనుతుఫానుల వల్ల ప్రమాదం ముంచి ఉంది. దీంతో ప్రజల సంరక్షణకు ప్రభుత్వం సహాయ సహకారాలు అందించటం కోసం సమగ్ర విపత్తు నివారణ ప్రణాళికలు సిద్ధం చేసుకొంది. ఈ అంశంపై చర్చించేందుకు మూడు రోజుల రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఇండియన్ చాప్టర్ ఆఫ్ సేవ్ ద చిల్డ్రన్ సంస్థ ఏర్పాటు చేసింది. భారీ వర్షాలు,పెనుతుఫానులను ఎదుర్కొనటానికి ఎన్‌జీఓలు, ప్రభుత్వ అధికారులు పాల్గొని పక్కా ప్రణాళికలను తయారు చేశారు. రెండురోజుల ఈ సమావేశాన్ని హైదరాబాద్‌లో చివరిరోజు ఆంధ్రప్రదేశ్‌లోని విపత్తు నివారణ సంస్థలో నిర్వహించారు. వివిధ శాఖలలోని ప్రభుత్వ అధికారులు,ప్రభుత్వ అధికారులు, విద్యాశాఖ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. బాలల రక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని తీర్మానించారు.






# రాజధాని వార్తలు

కలం

## బాలలే దేశ భవిష్యత్తు

ఏ దేశానికైనా బాలలే భవిష్యత్తు. వారి అభ్యున్నతిని దేశాభ్యుదయంగా పరిగణించి ఆరోగ్యం, విద్యపై ఆయా ప్రభుత్వాలు ఖర్చుచేసిన నాడే దేశానికి ఉజ్వల భవిష్యత్ ఉంటుంది. అయితే పేదరికంతో మగ్గుతున్న అనేక కుటుంబాలు పిల్లలను బడివైపు కాకుండా పనివైపుకు పంపుతున్నాయి. కొన్నిసార్లు బాల కార్మికులే కుటుంబాలకు ఆదాయ వనరుగా ఉంటున్నారు. దీంతో వారి భవిష్యత్ అంతా అంధకారమవుతోంది. మన దేశంతో సహా అభివృద్ధి చెందిన దేశాల్లో, నిర్ణీత వయస్సులోని బాలలు పని చేయడాన్ని అక్రమం లేదా దోపిడీగా పరిగణిస్తారు. బాలలను పనిలోకి తీసుకోవడానికి యజమానులకు అనుమతి లేదు. బాల కార్మికులను వ్యవసాయ, ఉపాధి రంగంలో పట్టణంలోని అనధికారిక రంగంలో, గృహ కార్మికులుగా ఉపయోగించుకుంటున్నారు.

భారత్, బంగ్లాదేశ్ సహా, అనేక దేశాల్లో బాల కార్మికులను విస్తృతంగా ఉపయోగించుకుంటున్నారు. భారత్‌లో బాల కార్మికుల సంఖ్య 70 నుంచి 80 మిలియన్ల వరకు ఉంటుందని అధ్యయనాల అంచనా .14 ఏళ్లలోపు బాలలను శ్రామికులను చేయరాదని సంబంధిత దేశాల చట్టాలు సూచిస్తున్నప్పటికీ, ఈ చట్టం తరచుగా ఉల్లంఘించబడుతోంది.

ఆసియాలో 61%, ఆఫ్రికాలో 32%, లాటిన్ అమెరికాలో 7%, అమెరికా, కెనడా, ఐరోపా మరియు ఆసియాలోని ఇతర సంపన్న దేశాల్లో 1% బాలలు కార్మికులుగా పనిచేస్తున్నారు, ఫ్యాక్టరీలు, యంత్రాల మధ్య, ఎత్తైన ప్రదేశాలు, భూగర్భ ప్రదేశాల్లో ఉంచితే రూ.20,000 అపరాధ రుసుం, కనీస వేతన చట్టం అమలు, క్రిమినల్ కేసులు నమోదు చేస్తారు. కిరాణా దుకాణాల్లో, హోటల్లో, మెకానిక్ పనుల్లో చేర్పిస్తే సంబంధిత యజమానులపై అపరాధ రుసుం విధించి కేసులు నమోదు చేస్తారు. యజమానుల ద్వారానే పిల్లలను బడిలో చేర్పిస్తారు. ఎస్సీ,ఎస్టీ కులాల్లోని 80శాతం మంది పిల్లలు బాలకార్మికులుగా పనిచేస్తుంటే వెనుకబడిన తరగతులకు చెందిన కుటుంబాల్లోని బాలకార్మికులు 20 శాతం ఉన్నారని సర్వేలు చెబుతున్నారు. సమాజంలో ఒక వర్గంవారు అత్యున్నత సుఖభోగాలు అనుభవిస్తుండగా మరికొన్ని వర్గాలు పీడిత వర్గాలుగా మిగిలిపోయాయి. దీంతో దేశంలో అసమానతలు తీవ్రంగా ఉండి అభివృద్ధి కుంటుపడుతోంది. ఈ నేపథ్యంలో భారతదేశప్రభుత్వం 14ఏళ్లలోపు పిల్లలకు నిర్భంధ విద్యను ప్రవేశపెట్టింది.

స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత బాలకార్మికవ్యవస్థను రూపుమాపటానికి మనదేశంలో ఎన్నో చట్టాలను రూపొందించారు. రాజ్యాంగంలోని 24 వ అధికరణం ప్రకారం 14 ఏళ్ల లోపు పిల్లలను పనిలో చేర్చుకోవడం నేరం. ఆర్టికల్ 21ఎ,ఆర్టికల్ 45 6 నుంచి 14 ఏళ్ల మధ్యవారికి నిర్బంధ ఉచిత విద్యను ప్రవేశపెడుతూ పార్లమెంటు 2009లో చట్టం చేసింది. ఈ పథకాన్ని విజయవంతంగా నిర్వహించడానికి కేంద్రప్రభుత్వం 600 కోట్లను వెచ్చిస్తోంది. అయినా 50 శాతం కంటే ఎక్కువమంది దీనిలో లబ్ధిపొందలేకపోతున్నారు. గత రెండేళ్లలో కేంద్ర ప్రభుత్వం 42 వేల ప్రభుత్వ పాఠశాలల మూసివేత కారణంగా కూడా బాలకార్మికుల పెరుగుతోంది. ఇది ఆందోళన చెందవలసిన అంశం ఆంధ్రప్రదేశ్‌లో రెండేళ్లలో నాలుగువేల పాఠశాలలు మూతపడ్డాయి.ఒడిశా, చత్తీస్‌ఘడ్, జార్ఖండ్ బాలికలు అక్రమరవాణాకు బాధితులుగా మిగిలిపోతున్నారు. నోబుల్ బహుమతి గ్రహీత కైలాష్ సత్యర్థి బాలల హక్కులకోసం అక్రమరవాణాకు గురవుతున్న పిల్లలకోసం 35 ఏళ్లుగా కృషి చేస్తున్నారు. కాని భారత సమాజంలో బాలల హక్కులను పర్యవేక్షించడానికి చాలా మంది సత్యర్థిల అవసరం ఉంది. బాలకార్మికుల నిర్మూలనకోసం ఏడాదిపొడవునా 24 గంటలూ పనిచేసే హెల్ప్‌లైన్ 1098 ను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటుచేసింది. దేశానికి అచ్చేదిన్ కావాలంటే బాలకార్మికుల నిర్మూలన అత్యవసం. దీనికోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సమగ్రంగా, సమిష్టిగా కృషిచేయాలి.



కాటూరు రవీంద్ర త్రివిక్రమ్
కన్సల్టింగ్ ఎడిటర్, హైకోర్టు న్యాయవాది
98495 68901/83309 68901
katuruRavindraTrivikram
@gmail.com

## పౌరులు–చట్టాలు

### Law-Citizen



**16** అ స్పృశ్యతా నివారణ రాజ్యాంగంలో అత్యంత ప్రాధాన్యత పొందడానికి డా॥బి.ఆర్. అంబేద్కర్ స్వానుభవాలే కారణం ఆయన తనదేశంలోనే అంటరానివాడుగా, తన దేశీయుల చేతనే చూడబడ్డాడు. మానసింకంగా ఎంతో క్షోభ అనుభవించాడు అయితే ఏ అగ్రవర్ణ వ్యక్తులు అంటురానితనాన్ని పాటిస్తున్నారో వారిలోనే ఉత్తములు ఆయనన్ను ఆదుకున్నారు. అగ్రస్థానానికి చేర్చారు ఆయన సహచరి కూడా అగ్రవర్ణానికి చెందినది కావడం గమనార్హం, కానీ ఇవేవీ ఆయన మనసిక గాయాలని మార్చలేకపోయాయి దళితులు దేశవ్యాప్తంగా సగౌరవంగా తలెత్తుకు బ్రతకాలనే లక్ష్యంతో ఆయన రాజ్యాంగరచనలోతన అస్పృశ్యతకు తగిన ప్రాధాన్యత కల్పించారు.అయితే ఆయన ఉద్దేశం సంపూర్ణంగా నెరవేరలేదనే చెప్పాలి. ఇప్పటికీ కొన్ని రాష్ట్రాలలో అస్పృశ్యత ..వెలిపాటిస్తున్నారు కొందరు విదేశీ మిషనరీల వలలోపడి క్రిస్టియన్ మతం పుచ్చుకున్నారు కానీ,ఆయన దేశాభిమాని.హిందు మతం కంటే భౌద్ధ మతంలోని సమాభావన ఆయనకు నచ్చింది తనఅనుయాయులతో బౌద్ధం స్వీకరించారు.

- 1976లోని చట్ట సవరణలో పౌరుహక్కులు కల్పించబడినాయి. పౌరుహక్కులు నిర్వచన ప్రకారం అంటరానితనం నిర్మూలించిన నేపథ్యంలో లభించిన హక్కులు వీటికి భంగం కలిగిస్తే మూడు నెలల జైలు శిక్ష విధిస్తారు అంటురానితనాన్ని ప్రబోధించడం కూడా నేరమే అలాగే చాలా నేరాల శిక్షల్ని పెంచడం జరిగింది. వీటిని అమలు చేయడానికి తగినయంత్రాంగాన్ని ఏర్పాటు చేయటం గురించి కూడా చట్టంలో చెప్పబడింది.

**(5) 18వఅధికరణం :** బిరుదుల రద్దు ఈ అధికరణం ప్రకారం

- ప్రభుత్వం మిలటరీ లేక విద్యాసంబంధకాని ఎలాంటి బిరుదును ప్రధానం చెయ్యకూడదు.
- భారతీయ పౌరుడు ఇతరదేశాల నుండీ ఎలాంటి బిరుదును స్వీకరించకూడదు (ప్రభుత్వ అనుమతితో దిలిప్ కూమార్ పాకిస్థాన్ నుండీ బిరుదును స్వీకరించడం జరిగింది)
- భారతదేశ పౌరుడు కాకపోయినా ప్రభుత్వ సంస్థలో ఉద్యోగిగా ఉంటే రాష్ట్రపతి అనుమతి లేకుండా విదేశ బిరుదులు స్వీకరించకూడదు.
- ప్రభుత్వ సంస్థలో పని చేసేవ్యక్తి రాష్ట్రపతి అనుమతి లేనిదే(భారతీయుడు) విదేశీ ప్రభుత్వం నుండీ ఎలాంటి బహుమతి,జీతం వంటివి తీసుకోరాదు.
- బ్రిటిష్ వారి పరిపాలనా కాలంలో పౌరులను ప్రతిభ పెట్టటానికి, అవినీతిని ప్రోత్సహించడానికి,బిరుదునిచ్చి సత్కరించేవారు. నిజానికి వాటివల్ల ఎలాంటి ఉపయోగమో లేదు. స్వాతంత్ర్య 'సమరయోధుడు' అనేదే అతిపెద్ద బిరుదుగా అందరూ భావిస్తున్నారు.
- బ్రిటిష్ వారి బిరుదులు పొందినవారు అధికులుగా ప్రత్యేక వర్గంగా వ్యవహరిం చేవారు.ఇది కేవలం బ్రిటిష్ వారి 'విభజించు –పాలించి' ఎత్తుగడ తప్ప వేరేమీ కాదు .
- ప్రభుత్వం ఇచ్చే మిలటరీ,విద్యా సంబంధ బిరుదుల మీద ఎలాంటి అభ్యంత రాలూ లేవు. వీటిని బిరుదులుగా ఉపయోగించుకోవచ్చు.
- అధికరణలు 17 మరియి 18 ల ప్రధాన ఉద్దేశం సామాజిక సమానత్వాన్ని ముందుకు తీసుకు వెళ్ళటం.

(సశేషం)

## 'స్వరాజ్'కు స్వతంత్ర్యం కావాలి

(మొదటిపేజీ తరువాయి)

తదితర భవనాలను తొలగించి మొత్తం చైనా కార్పోరేట్ సంస్థకు కట్టబెట్టేందుకు ప్రభుత్వ పెద్దల డైరెక్షన్‌లో నగరపాలక సంస్థ సిద్దమవుతోంది. అయితే, ప్రజల నుంచి వ్యతిరేకత రావడంతో మఖ్య పెట్టేందుకు పథకం రచించింది. ఈ మేరకు మొత్తం స్థలం విదేశీ సంస్థకు ఇవ్వబోమని, కొంత స్థలం మాత్రమే కేటాయించి, ఎక్కువ భాగం ప్రజలు యథావిధిగా వినియోగించుకునేందుకు ఉంచుతామని అధికారులు చెబుతున్నారు. నగర వాసులు మాత్రం అధికారుల మాటలను విశ్వసించడం లేదు. స్వరాజ్య మైదానాన్ని కాపాడుకునేందుకు తమ ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నారు.

స్వరాజ్య మైదానంలో కొత్తకొత్త నిర్మాణాలు వెలుస్తూ ఉండటంతో మాజీ ఎమ్మెల్యే అడుసుమిల్లి జయప్రకాష్ 2015లో హైకోర్టులో ప్రజా ప్రయోజన వాజ్యం దాఖలు చేశారు. దీనిపై హైకోర్టు అప్పట్లో స్పందిస్తూ భవిష్యత్తులో ఇక్కడ ఏ విధమైన నిర్మాణాలు చేపట్టకుండా యథాతథ స్థితిని కొనసాగించాలని ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ప్రభుత్వం అప్పట్లో మౌనంగా ఉన్నా... ఇప్పుడు ప్రభుత్వం తిరిగి ఈ స్థలాన్ని ప్రైవేటు సంస్థలకు కట్టబెట్టేందుకు సిద్ధమవుతోంది. గతంలో ఇచ్చిన ఉత్తర్వులను ప్రభుత్వం నగరపాలక సంస్థ, ఇరిగేషన్ అధికారులు కోర్టు ధిక్కారానికి పాల్పడుతున్నారంటూ న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తున్నారు. స్వరాజ్య మైదానాన్ని ప్రైవేటు సంస్థలకు కట్టబెట్టాలనే ప్రయత్నాలను నగర వాసులే కాదు.. రాజకీయ పార్టీలు కూడా జీర్ణించుకోలేకపోతున్నాయి. ఈ ప్రక్రియను ఎలా అడ్డుకోవాలనే విషయంపై వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు ఇప్పటికే న్యాయ నిపుణులతో చర్చలు జరుపుతున్నారు. కార్పోరేషన్ రికార్డుల ప్రకారం ఈ స్థలం క్రీడా మైదానంగా ఉందని, వ్యాపార అవసరాలకు ఏ విధంగా ఉపయోగిస్తారనే విషయంపై హైకోర్టులో ఫిర్యాదు దాఖలు చేయవచ్చా... అనే అంశాన్ని పరిశీలిస్తున్నారు.

## జులై 10కి నారుమళ్లకు నీరు

### వాటర్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ మురళీకృష్ణ

**రా.వా. ప్రతినిధి–తెనాలి:** కృష్టా పశ్చిమడెల్టా పరిధిలోని రైతాంగానికి జులై 10 నాటికి ఖరీఫ్ సాగుకు నీరు అందించే దిశగా ప్రభుత్వం కృషిచేస్తుందని అధికారులు సమన్వయంతో కాలవల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని వాటర్ డిస్ట్రిబ్యూటరీ కమీటీ ఛైర్మన్ మైనేని మురళీకృష్ణ అన్నారు గుంటూరుజిల్లా తెనాలిలోని కృష్ణా పశ్చిమ డెల్టా ఇరిగేషన్ కార్యాలయంలో డిస్ట్రిబ్యూటరీ కమిటీ సభ్యులు అధికారుల సమన్వయ సమావేశం ఏర్పాటుచేశారు ఇరిగేషన్ ఈఈ వెంకటరత్నం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో పలు అంశాలు చర్చకు వచ్చాయి ప్రధానంగా గత ఏడాది తక్కువ నీటి యాజమాన్యం అధిక దిగుబడులు సాధించేందుకు నీటి కొరతను అధిగమించేందుకు వారాబందీ విధానాన్ని అమలుచేసి మంచి ఫలితాలు సాధించామని గత ఏడాది కంటే ఈ ఏడాది సాగునీటి అవసరాలు తీర్చే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు పట్టిసీమ ద్వారా ఖరీఫ్ సాగుకు సకాలంలో 2,500 క్యూసెక్కుల నీరు అందుబాటులోకి రానుందని జులై 1న నీరు విడుదల చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకుంటున్నారని మురళీకృష్ణ తెలిపారు పంట కాలువల్లో నీటిపారుదల లోపాలను అధిగమిం చేందుకు చేపట్టిన పనులు సకాలంలో పూర్తిచేయాల న్నారు అయితే గత సంవత్సరం చేపట్టిన పనులు ఇంత వరకు బిల్లులు అందలేదని, డిస్ట్రిబ్యూటరీ సభ్యులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. చేసిన పనులకు సకాలంలో బిల్లులు చెల్లిస్తే కొత్త పనులు చేపేందుకు నీటి సంఘాలు ఆసక్తి చూపుతాయని ఆ విధంగా అధికారులు సహకరించడం లేదన్నారు. డిస్ట్రిబ్యూటరీ కమిటీ పరిధిలో సమస్యలు ఎన్ని ఉన్నా స్థానికంగా పరిష్కరించుకుందామని బిల్లులు విషయం జిల్లా అధికారుల దృష్టికి తీసుకువెళ్ళి సభ్యులకు హామీ ఇచ్చారు. డిస్ట్రిబ్యూటరీ కమిటీ సభ్యుడు రాహుల్ మాట్లాడారు. యడ్లపల్లి ఛానల్ క్రింద 10 వేల ఎకరాలు సాగవుతుందని తెలి పారు. దీనిపై ఈఈ వెంకట రత్నం సమాధానమిస్తూమున్సిపల్ అధికారులతో మాట్లాడి తగు చర్యలు తీసుకుంటామన్నారు. మురుగు నీటి వ్యవస్థతో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేపట్టిన పనులను డ్రైనేజి రేపల్లే డీఈ ఏసుబాబు వివరించారు.



# ఆరోగ్యానికి 6 సూత్రాలు



Dr. DWIBHASHYAM KASI VISHWANATH TEJASWI
B.A.M.S
CHINTALURU AYURVEDA PHARMACY
9032990138/ 9393990138
email:
dr.d.vishwanath@gmail.com

పార్టు 3

ధ్యానం అనగానే చాలామందికి ఒక అపోహ ఉంది. అది ఏమిటంటే ధ్యానం చేసే వారింట్లో దేముడి ఫోటోలు లేదా విగ్రహాలు ఉండవచ్చా? ఉండకూడదా? అని . భగవంతుడు సర్వాంతర్యామి అని ప్రతి వ్యక్తి నమ్ముతున్నపుడు మరి విగ్రహంలో భగవంతుడు ఎందుకు ఉండకూడదు.(ఇది కేవలం నా అభిప్రాయం మాత్రమే. ఏదైనా విగ్రహం అనేది నిగ్రహాల కోసం మాత్రమే. అందువల్ల విగ్రహాలు హాయిగా ఇంట్లో ఉండవచ్చు.ఇవి ధ్యానానికి ఏమీ అడ్డంకి కాదు. మనం చప్పట్లు కొడితే కాకులు ఎలా ఎగిరిపోతాయో. అలా ధ్యానం, పూజ అనే వాటివల్ల పాపాలు కూడా ఎగిరిపోతాయి.

ప్రతి మనిషిలోను ఉత్సాహం,సాహసం, ధైర్యం, బుద్ధి, శక్తి, పరాక్రమం అనే 6 గుణాలు ఉండాలి. ఒక పని చెయ్యాలి అంటే (మంచిపని) ధైర్యం, సాహసం రెండూ ఉండాలి. రావణాసురుడు శరీరం వదిలే ముందు అనుకున్నాట్ట! అయ్యో విభీషణుడు వచ్చి అన్నయ్యా నువ్వు గొప్ప మేధావివి. నువ్వు తలుచుకుంటే ఆకాశానికి మెట్లు కట్టగలవు. అంటే ఆలోచించాను.(ఆ పని చెయ్యగల సమర్ధుడు రావణాసురుడు). శూర్పణక వచ్చి సీత ఎంతో అందమైంది.అని చెప్పగానే వెనకా ముందూ ఆలోచించకుండా ఆమెను తెచ్చి ఈ స్థితి తెచ్చుకున్నాను. అని దు:ఖించాడుట. ఇలాంటి వాటి బారినపడకుండా ఉండాలి. అంటే ధ్యానం ఎంతో అవసరం. ఈ ధ్యానం మానసిక బలహీనతల్ని తొలగించి, విచక్షణ కలిగేలా చేస్తుంది. ధ్యానం, యోగా, పూజ, జపం, వ్యాయామం,నడక,. ఈ ఆరు సూత్రాలని ఒక నియమబద్ధంగా ఆచరించినట్లైతే ఆనందకరమైన ఆహ్లాదకరమైన ఆమోదకరమైన ఆరోగ్యం మన సొంతం. పైన చెప్పిన ఆరు సూత్రాల సాయంతో ఆయురారోగ్య ఐశ్వర్యాలతో వర్ధిల్లండి.

ఆరోగ్యానికి ఆరు సూత్రాలు : ధ్యానం, యోగ, పూజ, జపం, వ్యాయామం, నడక. ఇవి ఆచరించినట్టయితే చిరకాలం ఆరోగ్యం తథ్యం. ఇవి మన ఆరోగ్య సూత్రాలే కాదు. మానసిక ప్రశ్శాంతత, ఆనందకరమైన జీవితానికి మూలం అని చెప్పుకోవచ్చు.

ప్రస్తుత కాలమాన ప్రకారం చూసుకుంటే సమాజంలోని ప్రతివ్యక్తి ఏదో ఒక అనారోగ్యంతో బాధపడుతూనే ఉన్నారు. మరి ప్రజలు వీటి బారి నుంచి రక్షించబడాలంటే ప్రతి ఒక్కరూ ఆరోగ్యం కోసం యోగా, మెడిటేషన్, (ధ్యానం) వాకింగ్ (నగక) నామస్మరణ, దానము, ధర్మము ఎంత అవసరమో అలాగే ప్రజల ఆరోగ్యానికి ఆయుర్వేద వైద్యం అంద ముఖ్యం.

విజ్ఞాన భారతికి చెందిన సంస్థవారు ప్రపంచ ఆయుర్వేద సదస్సు నిర్వహించి ఆయుర్వేదాన్ని క్షుణ్ణంగా పరీక్షించి అనేక పరిశోధనలు జరిపి ఆయుర్వేద వైద్యం ప్రత్యామ్నాయ వైద్యం కాదు అని నిర్ధారించారు. పైగా ఈ ఆయుర్వేద వైద్యం నిన్నో, ఈ రోజో కనిపెట్టబడింది కాదు. ఇది చాలా పురాతన వైద్యం . దీన్ని దేవతలు రుషులకు అందిస్తే , ఆ రుషుల ఆ రోజు మానవాళికి ఈ వైద్యాన్ని అందుబాటులోకి తీసుకువచ్చారు.

కాల క్రమేణా ప్రస్తుత విద్యావేత్తలు ఈ వైద్యాన్ని క్షుణ్ణంగా పరీక్షించి ఇవి చాలా మంచి ఔషధాలను స్వచ్ఛమైన శాస్త్రీయ పద్ధతిలో శుద్ధి చేసి ప్రజల ఆరోగ్యానికి ఏ మాత్రం అవరోధం కలగని విధంగా మందులు తయారు చేసి వాటిని ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. కానీ చాలా మంది దీని మీద అవగాహన లేక చాలా రకాలుగా చెడు ప్రచారం చేయటం జరుగుతోంది. ఇది చాలా తప్పుడు ప్రచారం అని



ఖచ్చితంగా చెప్పవచ్చు. ఈ ఆయుర్వేద వైద్యంలో ప్రతీ వ్యాధీకి నివారణకు మందులు ఉన్నాయి. ఈ మందులు వాడటం వల్ల సంపూర్ణ ఆరోగ్యం పొందటమే కాకుండా వేరే ఏ అనారోగ్యాలూ దగ్గరకు రావు అనటంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.

నేడు చాలా మంది అల్లోపతీ వైద్యులు నొప్పులు మందులు ఎక్కువ వాడకూడదు.(పెయిన్ కిల్లర్స్) అలాగే యాంటీ బయోటిక్స్ ఎక్కువ వాడకూడదు. అవి వాడకూడదు, ఇవి వాడకూడదు అని ఎన్నో చెప్తున్నారు. కానీ మరి ఆయుర్వేద మందులో అలాటివేమిలేవే? మరి ఎందుకు ఇలాంటి పనికిమాలిన ప్రచారాలు.ప్రజలారా! ఒక్కసారి వివేకంతో ఆలోచించండి. అదే ఒక (అల్లోపతి) ఇంగ్లీషు డాక్టరు దగ్గరుకు వెళ్ళి ఈ మందులు (వారు వ్రాసిన మందులకి) సైడ్ ఎఫెక్ట్సు ఉన్నాయా? అని అడగ్గలరా. అంతదాకా ఎందుకు మందుల షాపువారిని అడగ్గలరా? మరి ఆయుర్వేదం అనగానే ఎందుకు ఈ వివక్ష!

చాలా మంది అన్ని వైద్యులు అయ్యాక ఆఖరి ప్రయత్నంగా ఆయుర్వేద వైద్యానికి వస్తారు. అప్పుడు కూడా లక్ష అనుమానాలు,యక్ష ప్రశ్నలు ఎందుకు? ఇన్ని సందేహాలు. పైగా ఆయుర్వేదం మందులు ఖరీదు ఎక్కువ అనటం. ఒక్కసారి పుటం పెడితే వందల, వేల ఆవు పిడకలు ఖర్చవుతాయి. ఎన్నో మూలికలు, సుగంధ ద్రవ్యాల కొనుగోలు చెయ్యాలి. ఎంతో ముడిసరుకు అవసరం అవుతుంది. మూలికలు దంచాలి. పసర్లు తియ్యాలి. దీనికి ఎందరో మనుషులు అవసరం. ఆయుర్వేదం అంటే ప్రకృతి మాత మనకు ఇచ్చిన తల్లిపాలవంటి వైద్యం. నేను ఏ వైద్యాన్ని తప్పుపట్టటం లేదు. కన్నతల్లి బిడ్డకు పాలిచ్చి, ఆబిడ్డ ఆరోగ్యాన్ని ఎలా కాపాడుతుందో ఆయుర్వేద వైద్యం కూడా అంతే అని తెలుసుకోవలసిందిగా కోరుతున్నా. వీటి అన్నిటికన్నా ముందు అసలు మన శరీరానికి ఔషధం వాడే అవసరమే రాకుండా జాగ్రత్తపడితే ఎంతో మంచిది కదా! అది ఎలా అంటే ధ్యానం. యోగా, ఇవి రెండూ ప్రపంచవ్యాప్తంగా ఈ రోజు వ్యాప్తి చెందాయి.(అలాగే అవసరమైతే మందులు వైద్యం మానకూడదు). ఒక్కసారి వాటి గురించి తెలుసుకుందామా!(క్లుప్తంగా).

(సశేషం)

# వంటికి యోగ మంచిదేగా..

యోగ అనే పదం యుజ్ లనే సంస్కృత ధాతువు నుండి యుజ్ అంటే చేర్చ కలుపు అని అర్థం, శారీరక మనసిక ఆత్మ శక్తులను భగవంతునితో అనుసంధానం చేయడమే యోగ.


ప్రపంచానికి భారతదేశం ఇచ్చిన ఎన్నో కానుకల్లో అపూరుపమైనది యోగా. ప్రతి ఏటా జూన్ 21ని అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రపంచంలోని 192 దేశాలు దీనిని ఆచరిస్తున్నాయి. శరీరాన్ని, మనస్సును, ఆత్మను ఏకం చేసి మన వాస్తవ శక్తిని తెలియచేసే శాస్త్రీయ విధానమే యోగా. పతంజలి మహర్షి సూచించిన అష్టాంగ యోగ సూత్రాల నుంచి రూపు దిద్దుకున్న యోగాకు అధికారికంగా ప్రపంచ గుర్తింపు రావడం భారతీయులుగా మనందరికీ గర్వకారణం.

మనిషి మనుగడలో ముఖ్యంగా మానసికమైన అలజడులకు. ఆలోచనలకు అధికారాలకు అధికముగా లోబడుతున్నాడు ఈఘర్షణే శక్తిని కోల్పోతూ ప్రపంచంలో నిరుత్సాహంగా, నిర్జీవమైన జీవితాన్ని అనుభవిస్తూ, శారీరకంగా ఎన్నో రుగ్మతులకు ఆహ్వానం పలుకుతున్నాడు. దీనినివారణకు ఏకైక మార్గం యోగా.. సమస్యలకు మూల కారణాలు మూడు.

**ఆధ్యాత్మికము :** మనము చేతులారా కొని తెచ్చుకున్న మన సమస్యలు, నమ్మకాలు, ఊహలు, ఆలోచనలు కోరికలు ఈర్ష్య అసూయలు, రాగ, ద్వేషాలు, ఇష్టా–అయిష్టాలు కోవలోకొస్తాయి.

- **భౌతికము :** ఆర్థిక పరిస్థితులు,కలహాలు విబేదాలు,సామర్య లోపాలు మొదలగు (భౌతికమైనది, సామాజికమైనది)
- **దైవికము :**ప్రకృతి వైపరిత్యాలు, చావులు, ప్రమాదాలు, లాంటివి మనసుకు బాధ కలిగిస్తాయి. ఇవి దైవికమైనవి. ఇవి మనసిక దుఖా:లకు పరిష్కారం చెప్పాడు.

కపిలి మహర్షి సుమారు 2400 సంవత్సరాలకు పూర్వం పతంజలి మహర్షి యోగ సూత్రాలు రాశాడు. కపిలుడు చెప్పినట్లు మనసుకే కాక శరీరాన్ని తేజోవంతముగా చేసుకోవడం ఎలాగో వివరించారు. దీనినే యోగాభాస్యంలోని ఎనిమిది దశలు అంటారు. లక్ష్య శుద్ధి ఎంత ముఖ్యమైనదో,సాధన శుద్ధి కుడా అంత ముఖ్యమైనది. ఆత్మ దర్శనానికి పతంజలి అందించిన 8 అంగములు సాధనా విధానములుగా ఉపయోగపడతాయి. అవి 1) యమము (సార్వజనీన నీతి సూత్రాలు) 2) నియయము క్రమశిక్షణతో కూగిన ఆత్మశుద్ధి 3) ఆసనము (భంగిమ) 4) ప్రాణాయామము (ఉచ్చాస నిశ్వాసముల లయబద్ధ నియంత్రణ) 5) ప్రత్యాహరము (ఇంద్రియాలను అంతర్ముఖం చేయడం 6) ధారణ(విషయముల నుంచి మనస్సును మరలించి నిలుపుట 7) ధాన్యము 8) సమాధి (ధ్యానముతో సిద్ధించిన అతీంద్రియ శక్తితో బాహ్య అంతర్ముఖ ప్రపంచంతో సంబంధం లేని పరమాత్మ శక్తిని అనుభూతి పొందేది.)




1. యమము : సాధకునిలో ఉద్రేక, ఉద్వేగాలను నియంత్రిచే యమము అయిదు(5)రకములుగా విభజింపబడింది. దీనినే సహజికమైన క్రమ శిక్షణ అని చెప్పవచ్చు.

ఎ) అహింస : నీవు మనసుతో, మాటలతో, ఖర్మలతో కానీ ఎవరినీ మానసికంగా శారీరకముగా హాని కలిగించకుండా ఉండడమే అహింసా పద్ధతిలోని ముఖ్యాంశము.

బి) సత్యము : మనసా, వాచా, కర్మణా సత్యానికి కట్టుబడి ఉండడం.

సి) అస్టేయం : ఇతరుల అనుమతి లేకుండా వారికి సంబంధించిన వస్తువులను తీసుకోకుండా ఉండడం అంటే దొంగతనం చేయకుండుట.

డి) బ్రహ్మచర్యం : దాంపత్యం జీవితమును కొనసాగిస్తూ, బ్రహ్మచర్యాన్ని కొనసాగించడం. అంటే ఇంద్రియ నిగ్రహాన్ని కలిగి ఉంటడమని అర్థం.

ఇ) అపరిగ్రహము : ఇతరుల నుంచి ఏమి ఆశించకుండా ఉన్నదానితో తృప్తి పడడం. అనగా సరిపడా పొందుతూ, ఎక్కువగా కూడబెట్టకుండా ఉండటం.

2) నియమము : ప్రక్కవారితో సామరస్యంగా, అంటే పరిష్కారయుతంగా జీవించడానికి తోడ్పడే నియయము 5 విధాలుగా విభజింపబడింది.

ఎ) శౌచము : శారీరక, మానసిక పరిశుభ్రతను పాటించడము బాహ్య, అంతర్ శుద్ధి కలిగి ఉండటం.

బి) సంతోషము : నిజ జీవితములో చేయవలసిన కర్మలను సక్రమంగా నిర్వర్తిస్తూ సంతోషముగా ఉంటము చేసి కర్మల ఫలితములకు విచారము పొందక తృప్తిగా ఉండటటమే సంతోషం.

సి) తపస్సు : మనసును మానవ అవమానముల యందు, సుఖ దు:ఖముల యందు, మనసును భవబాంధాల నుండి దూరముగా ఉంచి ఒకే రీతిగా సమాభావం కలిగి ఉండడము.

డి) స్వాధ్యాయము :‘ అత్మవిచారము’ కలిగి ఉండడం అనగా తనను తాను తెలుసకోవడమే మరియు సత్ గ్రంధములను పఠనము చేయడం, సత్పురుషుల సాంగత్యం చేయడం కూడా స్వాధ్యాయ మనిపించుకుంటుంది.

ఇ) ఈశ్వర ప్రణిదానము : ప్రతి పనిని ఫలాపేక్ష లేకుండా సృష్టికర్తను మనస్ఫూర్తిగా నమ్ముతూ ఆ భగవంతునికి పూర్తిగా మనల్ని మనము అర్పించుకోవడం.

3) అసనము : ఆసనమంటే సిర్థంగా, సుఖముగా ఒక భంగిమలో కూర్చోపెట్టేది. ఏదో ఒక భంగిమలో శరీరాన్ని కొద్దిసేపు నిశ్చలముగా ఉంచడం ద్వారా శరీర భాగములకు కావలసిన శక్తి, పని చేసే క్రమ పద్ధతి పొందుతుంది. ఆశనాలు చాలా రకాలున్నాయి. ఇవి ఇన్ని నిర్ణయించలేము. సృష్టిలో ప్రాణులెన్నున్నాయో అని ఆసనాలున్నాయి. అని చెప్పబడుతుంది. మొత్తం 84 లక్షల ఆసనాలున్నాయంటారు. పక్షులు, జంతువులు, క్రీములు, కీటకములను అనుసరించి ఆసనాలు పేర్లు పెట్టినట్లు గమనించగలరు.

4) ప్రాణాయామము : శ్వాసను ఒక క్రమ పద్ధతిలో తీసుకుంటూ వదులుతూ సమత్వరపరిచే ప్రక్రియ ప్రాణాయమము. ఈ పద్ధతిని పాటించడం వల్ల శ్వాసక్రియ వృద్ధి చెంది చెడు వాయువు బయటకు వెళ్ళి రకత్త శుద్ధి జరుగుతుంది. ప్రాణాయామ క్రియవల్ల శ్వాస ఉచ్ఛాసల వేగము పూర్తిగా తగ్గి ఇంచుమించుగా నిలుస్తుంది. చిత్త వృత్తులు నిరోధించబడుతాయి.

5) ప్రత్యాహారము : జ్ఞానేంద్రియాలు, కర్మేంద్రియాలు వాటి వాటి విషయాలనే సదా అనుసరిస్థాయి. చెవి శబ్దాన్ని, కన్ను దృశ్యాన్ని, ముక్క వాససనను కోరుకుంటాయి. ఇలా ఇంద్రియాలను స్వాధీనంలో ఉంచడమే ప్రత్యాహారమనబడుతుంది.

6) ధారణ : మనసును కేంద్రీకరించగలడం. ఒకే ఒక చోట చిత్తాన్ని నిలపడముగా . ఫలితముగా మనము దేన్ని అయినా సాధించగలం అన్న నమ్మకం ఏర్పడుతుంది. మనసుతో ధరించేదే దారణ.


7) ధ్యానం : ధ్యానం ఒక రకంగా చెప్పాలంటే తదేకమైన ధారణను ధ్యానము అని చెప్పవచ్చు. మనస్సులో ధరించిన దానిపైనే ధ్యాస కలిగి ఉండటమే ధ్యానము. మానసిక ప్రశాంతతో పాటు శరీరానికి బలాన్నిచ్చే ధ్యానం అన్ని విధాలయిన అనారోగ్యలను దూరంగ ఉంచుతుంది.

8) సమాధి : ఇది అష్టాంగ యోగములలో అత్యంత ప్రధానమైనది. దీన్ని అనువు పూర్వకముగా తెలుకోగలము. బాహ్య ప్రపంచంపైన కానీ. అంతర్ముఖ స్థితులపైనకానీ, సంబంధం లేకుండా సమత్వమైన మనసు ఏర్పర్చుకోగలిగే ప్రక్రియనే సమాధి సాధన అంటారు.

ఇవి అన్ని ఒక దానిపై ఇంకొకటి ఆధారపడి ఉన్నది. అష్టాంగములో మొదటి అంగాలు యమ, ఆసాన, ప్రాణాయమాలు, ప్రత్యాహారం బాహ్యాయోగమని, ప్రత్యాహం, ధారణ, ధ్యానం చివరి 3 అంగాలు అంతర యోగ అని అంటారు.

–బోస్

# నమాజ్‌తో ఇహ, పర ప్రయోజనాలు...



'నమాజ్'. విశ్వాసులకు ఇది తప్పనిసరి విధి. రోజూ అయిదు పూటలు వారు నమాజ్ ఆచరిస్తారు. ఈ అయిదు పమాజులను ఫజర్, జొహర్, అసర్, మగ్‌రిబ్, ఇషా పేర్లతో పిలుస్తారు. ఉషోదయానికి ముందు ప్రాతకాల నమాజులను 'ఫజర్' అని, సూర్యుడు నడినైతి నుండి వాలిన మధ్యాహ్న సమయ నమాజును 'జొహర్' అని, సాయంకాలం 4 గంటల తరువాత చేసే నమాజ్ అని, సూర్మాస్తమయమై 7 గంటలు దాటిన తరువాత చేసే నమాజును 'ఇషా నమాజ్' అని అంటారు. దైవారాధన విధానంలో అత్యున్నత స్థాయి ఆరాధనా విధానంలో నమాన్. ఇందులో అనేక రకాల ఆరోగ్య రహస్యలు కూడా ఇమిడి ఉన్నాయి. దైవప్రస్నత కోసం చేసే ఆరాధన విధానంలో దేవుడు ఆరోగ్య పరిరక్షణ కూడా ఉంచాడు. నమాజులో ఆచరించే వివిధ భంగిమలు మానవారోగ్యాన్ని నిలకడగా, సురక్షితంగా ఉంచడానికి దివ్వ ఔషధంగా ఉపకరిస్తాయి. ఉదాహరణకు...

నమాజులో మొదటి భంగిను నిటారుగా నిలబడడం. దీన్ని 'ఖియామ్' అంటారు. అంటే తక్బీరె తహెరీమా (అల్లాహు అక్బర్ అని నమాజు ప్రారంభించడం).... తరువాత కొద్దిసేపు అలా నిటారుగా నిలబడడం. తరువాత అలా నిటారుగా నిలబడి 'ఖిరాత్' చేయాలి. అంటే, అదే భంగిమలో దృష్టిని సజ్ దా ప్రదేశంలో నిలిపి పవిత్ర ఖురాన్‌లోని కొంత భాగాన్ని పఠించడం. తరువాత భంగిను 'రుకూ' అంటే రెండు అరచేతులను మోకాలి చిప్పలకు ఆన్చి నడుములను బల్లపరుపుగా వంచడం. 'రూకు' నుండి నిటారుగా లేచేటప్పుడు 'సమిఅల్లా హులిమన్ హమిద' అనాలి. దీన్ని 'తస్మీ' అంటారు. ఆ తరువాత 'సజ్ దా భంగిమ. రెండు మోకాళ్ళు, రెండు అరచేతులకు భూమిని ఆలంబనగా చేసి, నుదిటిని, ముక్కును నేలకు ఆన్చాలి. 'అల్లాహు అక్బర్' అంటూ 'సజ్ దా' రెండుసార్లు చేయ్యాలి. రెండుసార్ల్లూ ' అల్లాహు అక్బర్' అనాలి. తరువాత భంగిమ 'ఖఅద' లేక 'ఖాయిదా' అంటే అత్తహియ్యాత్ చదవడానికి కూర్చోవడం. రెండు మోకాళ్లను వెనుకకు మడిచి, ఎడమవైపు పాదాన్ని కుడివైపుకు అడ్డంగా మడిచి, కుడిపాదాన్ని మునివేళ్ళపై నిటారుగా నిలిపి ఎడమ పాదంపై బరువు వేసి కూర్చోవడం... ఈ అన్ని సమయల్లో దృష్టిని ఎటై మరల్చకుండా దైవధ్యానంలో మనసు నిమగ్నం చేయాలి. చూపుల్ని కూడా అటు ఇటు తిప్పకూడదు. తరువాత కుడివైపుకు, ఆ తరుఆత ఎడమవైపుకు సలాం చేయాలి. అంటే మెడకు ముందు కుడివైపుకు సలాం చేయాలి. అంటే మెడను ముందు కుడివైపుకు, తరువాత ఎడమవైపు తిప్పాలి. సలాంతో నమాజ్ ప్రక్రియ పూర్తవుతుంది. దీనివల్ల శరీరానికి తగినంత వ్యాయామం లభిస్తుంది. ఆత్మనిగ్రహం అలవడుతుంది. శరీరం అదుపులో ఉంటుంది.

'ఖియాం భంగిమ' పాదాను చేతులను పటిష్ట పరుస్తుంది. కాలి మడమలకు, మెడకు బలాన్ని చేరూరుస్తుంది. 'రూకు భంగిమ' వల్ల శరీరంలోని కొవ్వు కరిగించబడుతుంది. నడుము నొప్పి దూరమవుతంది. వెన్నముకకు బలం చేకూరుతుంది. 'సజ్ దా భంగిను' వల్ల కాలి వేళ్ళతో సహా, అన్ని అవయవాలకు సమవుతమైన వ్యాయమం లభిస్తుంది. మోకాళ్ల నొప్పులు దూరమవుతాయి. నడుము,

'ఖఅద భంగిమ' వల్ల మెదడుకు సంబంధించిన కండరాలు ఉత్తేజితమవుతాయి. పిక్కలు, కాళ్ళు, మెకాళ్ల కండరాలు పట్టివంతమవుతాయి. జ్ఞాపకశక్తి పెరుగుతుంది. మనసు నియంత్రణలోకి వస్తుంది. మొత్తంగా నమాజు భంగిమల వల్ల శారీరక, మానసిక రుగ్మతల నుండి విముక్తి లభిస్తుంది. శరీరం దృఢంగా తయారవుతుంది. ఆలోచనాశక్తి, మంచీచెడుల విచక్షణాశక్తి అలవడుతుంది. కామ, క్రోధ, మద, మోహ, మాత్సర్యాలపై అదుపు సాధించే శక్తి జనిస్తుంది. రక్త ప్రసరణ సాఫిగా జరుగుతంది. రక్తపోటు, మధుమేహం, ఉదర కోశ సంబంధిత వ్యాధుల నుండి నివారణ లభిస్తుంది.

## తరావీహ్

రమజాన్ మాసంలో ప్రత్యేకంగా చేయబడే నమాజ్ తరావీహ్. ఈ నెలలో వీలైనంత ఎక్కువగా దైవారాధన చేయాలని, దివ్వ ఖురాన్ పూర్తిగా పారయణం చేయాలని ప్రవక్త చెబుతారు. ప్రతిరోజు చేసే అయిదు పూటల నమాజ్‌లో ఇషా నమాజ్ చివరిది. తరావీహ్ నమాజ్‌ను ఇషా నమాజ్ తరువాత చేయాలి. 'తరావీహ్' అనే పదం 'రాహత్' నుండి వచ్చింది. రాహత్ అంటే విశ్రాంతి తీసుకోని మరీ చేయల్సిన నమాజు అని భావం. దివ్వఖురాన్‌లోని ముప్పై అధ్యాయాలను తరావీహ్ నమాజ్‌లో రోజుకు ఒకటి చొప్పున చదువుతారు.

## ఏతేకాఫ్

రమజాన్ నెల 21వ రోజు నుంచి చివరి వరకు ఒక ప్రత్యేకత ఉంది. ఇదే 'ఏతేకాఫ్' ఏతేకాఫ్ అంటే ఒకేరకమైన తపోనిష్ట. 'ఏతేకాఫ్' పాటించేవారు మసీదులోనే ఒక పక్క దేరాలాగా తెరను కట్టుకొని దైవధ్యానం పవిత్ర ఖురాన్ పారాయణం చేయడంలో నిమగ్నులవుతారు. 'ఏతేకాఫ్'లో ఉన్నవారు బలమైన కారణం ఉంటే తప్ప బయటికి పోకుడదు. అనవరసరంగా మాట్లాడకూడదు. దాదాపు మౌనంగా ఉండాలి.


## షబ్-ఎ-ఖద్ర్


రమజాన్ నెలలోని చివర 5 బేసి రాత్రుల్లో (21,23,25,27, 29) ఒక రాత్రి షబేఖద్ర్. అయితే 27వ రాత్రి షబేఖద్ర్. అయితే 27వ రాత్రి లైలతుల్ ఖద్ర్ కావడానికి ఎక్కువ అవకాశం ఉంది. ఇంతటి గొప్ప రాత్రి ఫలానా రాత్రి అని దేవుడు ఎందుకు తెలియజెయ్యలేదూ... అన్న ప్రశ్న కూడా ఉత్పన్నం కావచ్చు. బహుశా ఆ రాత్రిని అన్వేషించేతాపత్రయంలో తనదాసులు సాధ్యమైనంత ఎక్కువగా ఆరాధనల్లో గడపాలని, తమ పాపాల క్షమాపణ కోసం మరింత అధికంగా వారు వేడుకోవాలన్నది కారుణ్య ప్రభువు ఉద్దేశ్యం కావచ్చు.

### ఖురాన్‌తో ఆధ్యాత్మిక పరిమళం...

బిస్మిల్లా హిర్రహమా నిర్రహీం. అల్‌హందులిల్లాహి రబ్బిల్ ఆలమీన్. అర్రహమా నిర్రహీం. మాలీకి యౌమిద్దీన్ ఇయ్యాక నాబదు వైయ్యాకా నస్తహీన్ యహిదినస్ సిరాతల్ ముస్తహీన్

భావం : అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో ప్రారంభిస్తున్నాము. సర్వలోకాలకు ప్రభువైన అల్లాహ్ సమస్త స్తోత్రాలకు అర్హుడు. అటు వంటి అల్లాహ్ సహాయాన్ని అర్థిస్తున్నాం.







# విశ్వంభరుడి మహాభినిష్క్రమణ

అణువణువునా అభ్యుదయాన్ని నింపుకొని ,మనిషిని ప్రేమించి,లాలించి,సంస్కరించి...మానవ ప్రగతికి బాటను పరచిన జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత డాక్టర్.సి. నారాయణరెడ్డి ఈ నెల12న విశ్వాంతరాల్లోకి పయనమయ్యారు. సాహితీ పూదోటలో సొగసైన లతలను సాగుచేసిన ఆయన దివికేగినా కవితాసౌరభం మాత్రం మనవెంటే విడిచారు.

మనిషిని అచ్చమైన ఆశాజీవిగా గుర్తించారు మధ్యతరగతిలో పుట్టిన కవి నారాయణరెడ్డి. సినారే అంటూ పొట్టిపేరుతో చిరపరిచితులైన నారాయణరెడ్డి..అభ్యుదయం, కవితలు, సంప్రదాయాలు, సంస్కృతులు మావే అంటూ పేటెంట్ హక్కుగా ఒకే వర్గం ఆజమాయిషీ జరుపుతున్న రోజుల్లో స్వతంత్రంగా, స్వయంగా, ఎదిగిన వారు సినారే.. తోటి కవిసామ్రాట్‌లతో ఎక్కడా, ఎప్పుడూ విమర్శలు కూడా పొందకుండా తన్నుతాను మలుచుకున్న వ్యక్తిత్వం ఆయన సొంతం. ఆర్‌కే లక్ష్మణ్ కామన్‌మేన్‌లా సినారేకూడా మధ్యతరగతి మనిషినే కథావస్తువుగా చేసుకున్నారు. ప్రస్తుత పరిస్థితులకు తగ్గట్టుగా

• • •

**కడివెడన్ని కలల్ని తాగేసి**
**కడుపునింపడం నేర్చుకున్నాను..**
**నవ్వుతున్న జీవచ్ఛవానికి**
**రవ్వల హారంగా ఉన్నాను**
**మధ్యతరగతి మనస్తత్వానికి**
**మాయని గాయంలా ఉన్నానంటూ...**

• • •

కవి వేధనాభరిత జీవితాన్ని మధ్యతరగతి మందహాసం కావ్యంలో వివరించారు. అయితేఆయనలో విప్లవ,భావకవి దాగి ఉన్న అభ్యుదయకవి ఆయన. మానవ సమాజానికి అశావాదం ఎంత అవసరమో చెప్పడమే కాకుండా వాటి హద్దుల్ని కూడా ఏర్పరిచారు. కులం, మతం, ప్రాంతం పేరుతో విడిపోతూ సమాజం రక్తప్రోక్షణకు సమాయత్తం అవుతున్న వేళ

**కుత్తుకలను నరికితేకాదు..**
**గుండెను కలిపితే గెలుపు**
**వినాశం జరిగితేకాదు**
**వివేకం పెరిగితే గెలుపు**
**అంటూ మానవత్వాన్ని ప్రభోదించారాయన.**

• • •

మధ్యతరగతి నిరాశానిస్పృహలను తరిమికొట్టేందుకు ఆయన రాసిన



**చీకట్టిగట్లు చీలినప్పడే**
**కాంతిధార గంతులేస్తుంది**
**భూదివృక్షం జారిపడ్డప్పడే**
**అడుసు గుడిసె నడువనేరుస్తుంది**
**ధనం రెక్కలు తునిగినప్పడే**
**సామ్యవాదం జంగవేస్తుందని**

• • •

ప్రభోదించిన ధీరుడు సినారే..ప్రస్తుత ప్రభుత్వాలు చేస్తున్న వెర్రిమొర్రి వేశాలకు ఆయన కలం జుళిపిస్తూ ..

• • •

**కోతి యుగం నుంచి రాతియుగానికి దూకి**
**రాతి యుగం నుంచి రాకెట్ యుగానికి ఎగబాకి**
**మళ్లీ వెనక్కు నడుస్తున్నామా**
**అంటూ ప్రశ్నించారు...**
**ధేను హత్యను నిషేధించాలని అహింసావ్రతులు**
**మానవహత్యకు పొగరేపుతుంటే**
**లోకాన్నే సన్యసించిన సాధుపుంగవులు**
**లోక్‌సభ గోడలకు ఎగబాకుతుంటే**
**ఎంత హాయిగా నిదురపోతోందీ చట్టం**

• • •

అంటూ సమకాలీన అరాచకాలపై కత్తిదూసారు..

• • •

**వద్దుబాపూ వద్దు**
**నీవిచ్చిన మామిడిపండు**
**మేడిపండుగా మారొద్దంటూ**
**ప్రజాస్వామ్యాన్ని నిగ్గుతీశారాయన.**

• • •

విశ్వనాథ కవికి జ్ఞాన్‌పీఠ్ వరించిన 19 ఏళ్లకు మళ్లీ తెలుగువాడికి అదే అవార్డు రావడం గర్వించదగ్గ విషయం..అలా అని ఆయన పొంగిపోలేదు.. సమైక్యాంధ్రప్రదేశ్‌లో ఈ అవార్డుకు అర్హులైనవారు పదిమంది ఉన్నారంటూ తన విశాల హృధయం చాటారు. అవార్డు అందుకున్న సమయంలో సన్మానం చేస్తామంటూ వచ్చినవారికి

• • •


**కలానికి వచ్చిన పురస్కారానికి**
**కులానికి ఎలా ఆపాదిస్తారని అడిగిన ధీశాలి..**
**రాస్తూ..రాస్తూ..పోతాను**
**రాఇంకేవరకు రాస్తాను..**
**వపువు వాడేవరకు**


• • •

అన్న ఆయన మాటను నిజం చేసుకున్నారు. ఎంతోమంది తమ పిల్లలకు రెక్కలొచ్చి ఎగిరిపోయాక వంటరిగా వేధన అనుభవించేవారున్న సమాజంలో గంగ,యమున, సరస్వతి,కృష్ణవేణీల ఆప్యాయతా అనురాగాలతో సుసంపన్నమైన జీవితం ఆయనది. ఆయన రచనలు,మనస్సును హత్తుకొనే పాటలు నైరాశ్యం నుంచి కర్తవ్యబంధనాలవైపుకు మళ్లిస్తాయనడంలో సందేహంలేదు. తెలుగుభాష ఉన్నంతవరకు సినారే చిరస్మరణీయుడే..ఆ మహానుభావుడికి అక్షరాంజలి ఘటిస్తూ

**- హుస్సేన్ ఖాన్, ఎడిటర్**







# స్వాతంత్రోద్యమంలో ముస్లింలు



Syed Naseer Ahamed
Mobile: 9440241727.
E-mail: naseerahamedsyed@gmail.com




ఆంగ్లేయులను భరతభూమి నుంచి పూర్తిగా తరిమికొడితే గాని స్వదేశీయులను వారి దోపిడి నుండి విముక్తి కల్పించలేమని భావించి, ఈస్ట్ ఇండియా కంపెనీ పాలకుల మీద సమర శంఖారావం పూరించి, చివరి వరకు పోరుబాటలో సాగిన యోధుడు మీర్ ఖాశిం అలీఖాన్. ఆంగ్లేయులతో చేతులు కలిపి ప్లాసీ యుద్ధంలో నమ్మకద్రోహానికి పాల్పడిన మీర్ జాఫర్‌కు కంపెనీ పాలకులు తిలోదకాలు ఇచ్చాక, బెంగాలు గద్దె మీద జాఫర్‌కు స్వయాన మేనల్లుడైన మీర్ ఖాశింను కూర్చోపెట్టాలని గవర్నర్ నిర్ణయం ప్రకారం 1760 సెప్టెంబరు 27న మీర్ ఖాశిం బెంగాలు నవాబు అయ్యారు. ఆ సమయంలో ప్లాసీ యుద్ధ విజయంతో చెలరేగిపోతున్న ఈస్ట్ ఇండియా కంపెనీ అధికారులు, గుమాస్తాలు, దస్తావేజులు రాతగాళ్ళు, వర్తకులు అపరిమిత అధికారాలతో, అంతులేని ధనకాంక్షతో రాబర్టు క్లయివు ఆరంభించిన ధనసంచయాన్ని కొనసాగిస్తూ ఇష్టారాజ్యంగా ప్రవర్తించడం ఆరంభించారు. కంపెనీ అధికారులు, ఉద్యోగులు, వర్తకులు స్వదేశీయుల చిత్తానికి వ్యతిరేకంగా వ్యవహారించటం సర్వజనులకు ప్రాణాంతకమయ్యింది. ఆంగ్ల అధికారుల అభిమతాన్ని, పెత్తనాన్ని ఏ మాత్రం నిరసించినా ప్రజలకు ముళ్ల కొరడాలతో దెబ్బలు, జైలుశిక్షలు చిత్రహింసలు అనునిత్యం అనివార్యం అయ్యాయి. ఆ అవాంఛనీయ వాతావరణంలో బెంగాలు నబాబుగా అధికారాలను చేపట్టిన మీర్ ఖాశిం తొలుత నుండి స్వతంత్రంగా వ్యవహరించ సాగారు. ప్రజలు హితవుకు భిన్నంగా ఆంగ్లేయులు వారి వత్తాసుదారులు సాగిస్తున్న దుర్మార్గాలను సహించలేక కంపెనీ అధికారుల, ఉద్యోగుల నిర్వాకాన్ని ఎండగడ్తూ కంపెనీ ఉన్నతాధి కారుల కౌన్సిల్‌కు 1762 మేలో మీర్‌ఖాశిం అలీఖాన్ లేఖ రాశారు ఆ లేఖకు కంపెనీ పాలకుల నుండి అనుకూల స్పందన లేకపోగా ఆంగ్లేయుల దోపిడీ వేధింపులు మరింత పెరగటంతో గత్యంతరం లేని పరిస్థితులలో కంపెనీ పాలకులతో మీర్ ఖాశిం ఘర్షణకు సిద్దపడ్డారు. ఆ ప్రయత్నాలలో భాగంగా 1762లో తన రాజధానిని ముర్షిదాబాద్ నుండి మాంఘీర్ మార్చారు. 1763 జూన్ 10న తొలిసారిగా ఆయన ఆంగ్లేయులకు ఎదుర్కొన్నారు. ఆ యుద్ధంలో ఆంగ్లేయులది పైచేయి కావటంతో మీర్‌ఖాశిం తాత్కాలికంగా రణభూమి నుండి తప్పుకుని అయోధ్య చేరుకున్నారు. అయోధ్య నవాబు షుజావుద్దౌలా ఢీల్లీ చక్రవర్తి షా ఆలం -2ల బలగాలతో కలసి మరోమారు ఈస్ట్ ఇండియా కంపెనీ సైన్యాలతో బక్సర్ వద్ద మీర్ ఖాశిం తలపడ్డారు. ఆ నిర్ణయాత్మక యుద్ధంలో ఆంగ్లేయుల కుట్రలు కుతంత్రం వలన స్వదేశీయుల స్వార్థం కారణంగా షుజావుద్దౌలా షా ఆలం సైన్యాలు రణరంగం లోకి పూర్తిగా దిగకుండా కేవలం ప్రేక్షకపాత్ర వహించడంతో 1764 అక్టోబరు 22నమీర్ ఖాశింకు పరాజయం తప్పలేదు. ఆంగ్లేయ శత్రువుకు ఏమాత్రం లొంగకుండా రణభూమి నుండి మీర్‌ఖాశిం తప్పుకున్నారు. ఆ తరువాత మళ్ళీ ఆంగ్లేయులతో పోరాటంచేసేందుకు విఫల ప్రయత్నాలు చేస్తూ 1777లో ఢీల్లీ సమీపాన మీర్ ఖాశిం అలీ ఖాన్ కన్నుమూశారు.

# మన కోసం

| | | | | |
|---|---|---|---|---|
| | శ్రీ విజయలక్ష్మీ జనరల్ స్టోర్స్ | తుళ్ళూరు | చందోలు సత్యనారాయణ | 9441411432 |
| రెస్టారెంట్స్ | గోదావరి రుచులు | తుళ్ళూరు | యన్.రామరాజు | 9703908055 |
| | బిర్యానిస్ | విజయవాడ | బిర్యానిస్ | 7032202222 |
| | స్వాగత్ మెస్(వెజ్) | మల్కాపురం | చిగురుపాటి | 90329 58580 |
| | ఎస్.ఆర్.కె. గ్రాండ్ | మండడం | శ్రీనివాస్ | 9553023388 |
| షాప్స్ | రేమాండ్స్‌టైలర్స్ | తుళ్ళూరు | ఎస్.కె. జాని | 9492470426 |
| | వర్షిత ఫోటోస్టాట్ | రాయపూడి | పోతురాజు | 9985853188 |
| | బిస్మిల్లా పెయింటింగ్ వర్క్స్ | రాయపూడి | షేక్. మజీదు | 7095880828 |
| | కె.జి .ఎన్. కారు ట్రావెల్స్ | రాయపూడి | ఎస్.కె.సుబాని | 97040 74820, |
| | వైభవ్ డ్రస్సెస్ | తుళ్ళూరు | ఎస్‌వి. పున్నారావు | 9848407935 |
| | చైతన్య గోదావరి బ్యాంకు | రాయపూడి | | 08645244266 |
| | ఉంగరాల హుస్సేన్ టెంట్‌హౌస్ | రాయపూడి | ఉంగరాలఖాజ | 9441275466 |
| | అంజుమన్ టెంట్ హౌస్ | రాయపూడి | పఠాన్ బాషా ఖాన్ | 9502085516 |
| ట్రేడర్స్ | సాయి గణేష్ | వెలగపూడి | జొన్నలగడ్డ మనోజ్ కుమార్ | 7382371111 |
| | శ్రీ చంద్రిక | రాయపూడి | కోలా శ్రీనివాసరావు | 908073516 |

# వ్యవసాయ మార్కెట్ కమిటీ గోదాం శంకుస్థాపన



**రా.వా.ప్రతినిధి, కోనసీమ -జిఎన్.రావ్ :** వ్యవసాయాన్ని లాభసాటిగా చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రణాళిక రూపొందించిందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి , హోంమంత్రి నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. ఉప్పలగుప్తంలోని సిరిపల్లి-మునిపల్లి ఆర్అండ్‌బీ రహదారి పక్కన రూ. 1.5 కోట్లతో నిర్మిస్తున్న వ్యవసాయ మార్కెట్ కమిటీ గోదాము నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్ గునిశెట్టి చినబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మంత్రి పాల్గొని మాట్లాడుతూ రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర లభించే వరకు గోదాములో నిల్వ చేసుకోవచ్చన్నారు. అలా నిల్వ చేసుకున్న రైతులకు వారి ఉత్పత్తులపై రుణం లభిస్తుందన్నారు. లాభసాటి ధర వచ్చిన వెంటనే సరుకును అమ్మి అప్పు జమ చేసుకోవచ్చన్నారు. రుణమాఫీ విషయంలో రైతులు ఎంతో సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే అయి తాబత్తుల ఆనందరావు మాట్లాడుతూ రైతులకు అవసరమైన వ్యవసాయ పనిముట్లను రాయితీ ధరకు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పలగుప్తం ఎంపీపీ శిరంగు రాజా, జడ్పీటీసీ దేశంశెట్టి లక్ష్మీనారాయణ, అల్లవరం జడ్పీటీసీ వేగిరాజు ప్రవీణ, అమలాపురం ఎంపీపీ బొర్రా ఈశ్వరరావు, టీడీపీ మండల శాఖాధ్యక్షుడు నిమ్మకాయల సూర్యనారాయణమూర్తి పాల్గొన్నారు.

## స్వచ్ఛభారత్‌లో చినరాజప్ప



**రా.వా.ప్రతినిధి, కోనసీమ, -జిఎన్.రావ్ :** స్వచ్ఛభారత్‌లో భాగంగా నల్లవంతెన వద్దనున్న బైపాస్ రోడ్డులో మున్సిపల్ చైర్మన్ చిక్కాల వినాయకరావు(గణేష్) ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి, హోంమంత్రి నిమ్మకాయల చినరాజప్ప పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను, రహదారులను శుభ్రంగా ఉంచాలని అప్పుడే స్వచ్ఛ అమలాపురం సాధ్యమవుతుందన్నారు. అలాగే పట్టణంలో తడిచెత్తను, పొడిచెత్తను వేరుచేసి సంపదను ఉత్పత్తిచేసే కేంద్రాన్ని నెలకొల్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆశెట్టి ఆదిబాబు, మట్టపర్తి శ్రీరామ్మూర్తి, నెల్లి రిప్పన్, కాట్రేనికోన జడ్పిటీసీ నాగిడి నాగేశ్వరరావు, వలవల శివరావు, కడలి తాతారావు, బొర్రా వెంకటేశ్వరరావు, బత్తుల సాయి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినిలకు సైకిళ్లు పంపిణీచేసిన ఎమ్మెల్యే

**రా.వా.ప్రతినిధి,కోనసీమ-జిఎన్.రావ్ :** ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని, ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అన్నారు. అల్లవరం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థినిలకు బడికొస్తా పథకం క్రింద సైకిళ్ళను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యతోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విద్యాభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో అల్లవరం ఎంపీపీ చింతాలక్ష్మీగౌరి, జడ్పీటీసీ వేగిరాజు ప్రవీణ, టీడీపీ మండలాధ్యక్షుడు దాట్ల గోపీరాజు, చింతా శ్రీను, కంకిపాటి సత్యవతి, అడపా కృష్ణప్రసాద్, కంకిపాటి వీరబాబు, ప్రధానోపాధ్యాయుడు బీవీవీ సుబ్రహ్మణ్యం, ఎంపీటీసీ సాపే సత్యనారాయన తదితరులు పాల్గొన్నారు.

## జూలై 1 నుంచి అన్న అమృత హస్తం

**జాయింట్ కలెక్టరు గంథం చంద్రుడు**



**రా.వా ప్రతినిధి-విజయవాడ :** జిల్లాలో అన్న అమృతహస్తం కార్యక్రామాన్ని జూలై 1వ తేదీ నుంచి అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రారంభించాలని జాయింట్ కలెక్టరు గంథం చంద్రుడు అధికారులను ఆదేశించారు అన్న అమృత హస్తం పథకం అమలుపై స్థానిక జేసీ క్యాంపు కార్యాలయంలో జిల్లా స్థాయి కార్యనిర్వాహక కమిటీ సమావేశం స్థానిక జాయింట్ కలెక్టరు కమిటీ చైర్మన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ద్వారా చేపట్టనున్న అన్న అమృతహస్తం పథకాన్ని జిల్లాలోని 21 ప్రజెక్టులకు గాను 2013 నుంచి 5 ప్రాజెక్టులలో అమలు చేస్తున్నామని వివరించారు. మిగిలిన 16 ప్రాజెక్టులలో జూలై 1 నుంచి పూర్తిస్థాయిలో జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తామని చెప్పారు. ఈ పథకం ద్వారా 42వేల మందికిపైగా లబ్ధిపొందనున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా మహిళా శిశు సంక్షేమాధి కారి కె.కృష్టకుమారి, డీఆర్‌డీఏ ప్రాజెక్టు మేనేజరు సరళ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ప్లాట్లకు సొబగులు

- రూ. 15 వేల కోట్లతో ఎల్‌పీఎస్ లేఅవుట్లు
- త్వరలో అన్నివసతులతో కూడిన ప్లాట్లు

**రా.వా. ప్రతినిధి- అమరావతి :** నవ్యాంధ్రప్రదేశ్ రాజధానికి భూములిచ్చిన రైతులకు కేటాయించిన ప్లాట్లలో మౌలిక వసతులకు సీఆర్‌డీఏ శ్రీకారం చుట్టింది. గత సంవత్సరం జూన్ 25న రాజధాని పరిధిలోని నేలపాడు గ్రామంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజలకు ప్లాట్లు ఇచ్చారు. ఇది జరిగి ఏడాది గడుస్తున్నా లేఅవుట్లు రూపొందించలేదని రైతుల్లో ఆందోళన వ్యక్తం అవుతోంది దీంతో సీఆర్‌డీఏ ప్లాట్ల అభివృద్ధికి ప్రణాళికలను ప్రభుత్వం సిద్ధం చేసింది. జూన్ చివరి నాటికి టెండర్లు ఆహ్వానించనున్నట్లు సమాచారం. అత్యాధునిక మౌలిక వసతులు కల్పించేందుకు రాజధాని నగారాన్ని 13 జోన్లుగా విభజించారు. ప్రస్తుతం 11 జోన్లకు మాత్రమే టెండర్లు పిలవనున్నారు. ల్యాండ్ పూలింగ్‌కు నిరాకరించిన ఉండవల్లి పెనుమాక గ్రామాలను గ్రీన్ బెల్ట్‌గా ప్రభుత్వం పరిగణించనుంది. కొన్ని గ్రామల్లో భూసేకరణ ముగిసినా అక్కడ భూములు సీఆర్‌డీఏ పరిధిలోకి వచ్చిన తర్వాత వాటిల్లో మౌలిక వసతులను కల్పించేందుకు సన్నాహాలు చేస్తోంది. దీనికోసం రూ 9-10 వేల కోట్లు ఖర్చువుతుందని భావిస్తున్నారు అవసరమైన నిధులను వివిధ జాతీయ అంతర్జాతీయ బ్యాంకుల నుంచి పొందేందుకు సీఆర్‌డీఏ చేసిన ప్రయత్నాలు సఫలీకృతమయ్యాయి అయితే ఇందులో సుమారు రూ. 7వేలకోట్లు ప్లాట్ల అభివృద్ధి వినియోగించగా మిగిలిన మొత్తాన్ని ప్రభుత్వ కార్యాలయ నిర్మాణానికి వివిధ అవసరాలకు ఉపయోగించనున్నారు. అన్ని వసతులతో కూడిన ప్లాట్లను త్వరలోనే రాజధాని రైతులకు అందించేందుకు సీఆర్‌డీఏ, ఏడీసీ అధికారులు సిద్ధమౌతున్నారు.



శ్రీ కల్కి అందరివారు
ఎం.బేగ్
విశ్వశాంతి ధర్మ స్థాపకులు,దైవ సత్యస్వరూపి,
లోక రక్షకులు జగద్గురువులు శ్రీ కల్కి
కలియుగ కాల ప్రమాణము 4,32000 సంవత్సరాలు
3658 వ సం॥క్రీ॥ శ॥ 570 సం॥లో వచ్చారు. శ్రీ కల్కి
అంతిమ దైవ ప్రవక్త ముహమ్మద్ (స) వారు
కలియుగము మహా మంత్రమునకు సామ వేదములో
హా హా 1 లా ఇలాహ
హూ హూ 2 ఇల్లల్లాహు
హీ హీ 3 మొహమ్మదుర్ రసూలుల్లాహి
8143307812
ఎవరూ నరకానికి పోకుండా స్వర్గానికి వెళ్లాలనే ఆకాంక్షిస్తూ..

# జీఎస్టీ బాదుడు




**రా.వా. ప్రతినిధి, గుంటూరు :** అభివృద్ధి భారత్‌కు ఆర్థిక సంస్కరణలు అవసరం,ప్రపంచవ్యాప్తంగా 150 దేశాల్లో గూడ్స్ సర్వీస్ టాక్స్ (జీఎస్టీ) అమలులో ఉంది. దేశంలోనూ జీఎస్టీ అమలు చేస్తే దేశమంతా ఒకే ఉత్పత్తికి ఒకే ధర ఉంటుంది. ఆలోచన మంచిదే కాని, ఆచరణలో మాత్రం వివిధ వర్గాల ప్రజలకు నష్టం కలుగుతుంది. ప్రధానంగా వ్యాపారులకు జీఎస్టీ కొంత ప్రతిబంధకంగా మారనుంది. బంగారం,సినిమా టిక్కెట్టు, హోటల్, మెడికల్, ఇలా కొన్నింటిపై భారం పెరిగే అవకాశం ఉండగా, జీడిపప్పు, ఆహార పదార్థాలపై పన్ను భారం తగ్గనుంది. జిల్లాలో జీఎస్టీని వర్తక సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ప్రధానంగా హోటల్స్ అసోసియేషన్, మెడికల్ అసోసియేషన్, పెట్రోలు డీలర్స్, ఛాంబర్ ఆఫ్ కామర్స్, గోల్డ్ షాపు అసోసియేషన్‌లు వ్యతిరేకిస్తూ నిరసన ర్యాలీలు, ఒకరోజు స్వచ్ఛంద బంద్ వేర్వేరుగా నిర్వహించాయి. మరోవైపు సెంట్రల్ ఎక్సైజ్ అధికార యంత్రాంగం జీఎస్టీపై అన్ని వర్గాల ప్రజలకు, వ్యాపారులకు అవగాహన కల్పించేలా సదస్సులు నిర్వహించింది. మొత్తం మీద జీఎస్టీ అమలుపై జిల్లాలో విభిన్న అభిప్రాయాలు వెల్లడవుతున్నాయి. అభివృద్ధి కోణంలో మంచిదే కాని, సామాన్యులు, వ్యాపారులపై పెనుభారం పడుతోందని సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**సామాన్యుల సినిమా కష్టాలు**

వచ్చేనెల నుంచి సినిమా టికెట్ల ధరలు కొండెక్కే అవకాశం ఉంది. 100 రూపాయలు ఉన్న టిక్కెట్టుపై 18 శాతం, వంద రూపాయలు పైబడిన టిక్కెట్టు 28 శాతం భారం పడనుంది. దీంతో పెరగనున్న పన్ను భారంతో కలుపుకొని టికెట్టు ధర 30శాతం మేర పెరిగే అవకాశం ఉంది.

**రూ.500 దాటితే లగ్జరీ**

మరోవైపు రూ.500 దాటిన కొన్ని ఉత్పత్తులను లగ్జరీ కేటగిరీలో చేర్చారు. ఉదాహరణకు రూ.500 కంటే అధిక ధరకు ప్లాస్టిక్ కుర్చీ కొంటే సుమారు 28 శాతం పన్ను చెల్లించాల్సి ఉంటుంది. అదే రూ.500 లోపు అయితే 18 శాతం మాత్రమే పన్ను ఉంటుంది. ఇలా స్కూల్ బ్యాగులు, నిత్యావసరాలు, పచ్చళ్లు, పప్పు దినుసులు, ప్యాకింగ్ చేసిన ఆహారం తదితరాలకు తక్కువ పన్ను ఉండగా, మిగిలిన అన్నింటికి అధిక పన్ను ఉంటుంది. సామాన్యులపై వస్తు భారం ఉండదంటూనే పన్ను భారం మోపుతున్నారు. దాదాపు 75 శాతం మందిపై ఈ ప్రభావం ఉంటుంది. ఆహార ఉత్పత్తులకు పన్ను లేదంటూనే బ్రాండెండ్ ఆహార ఉత్పత్తులకు పన్ను విధిస్తున్నారు. దిగువ మధ్యతరగతి వ్యక్తి కూడా మార్కెట్‌లో అందుబాటులో ఉండే బ్రాండ్ ఉత్పత్తులు కొనుగోలు చేస్తే పన్ను చెల్లించాల్సి ఉంటుంది.

**జరిమానాలు,శిక్షలు కూడా..**

ఇదిలా ఉంటే ఇక జీఎస్టీ అమలు వ్యాపారులకు కత్తి మీద సాములా మారుతుంది. ప్రతి వ్యాపారి సాంకేతిక పరిజ్ఞానం నేర్చుకోవడంతో పాటు, గుమస్తాను కూడా ఏర్పాటు చేసుకోవాలి. ఇది కొంత ఖర్చుతో కూడుకుని ఉంటుంది. పన్ను చెల్లింపుల్లో అవకతవకలు జరిగినా, ఏదైనా పొరపాటు జరిగినా రూ.10 వేలు జరిమానాతో పాటు, జైలుశిక్ష కూడా ఉంది. మొత్తం మీద ఇన్‌పుట్స్ ట్యాక్స్ క్రెడిట్ మాత్రం వ్యాపారులకు కొంత ఉపయోగంగా ఉండే అవకాశం ఉంది. సరుకు తయారీ కోసం కొనే ముడిసరుకుపై విధించే పన్నును తిరిగి పొందే అవకాశం ఉంటుంది.

## ఒక్కసారి ఆలోచించండి...

దేశానికి అన్నంపెట్టే దేహాలెన్నో పడిపోతున్నాయ్
పట్టించుకుంటున్నావా...
ఇష్టమైన క్రికేటరెవరో వంద పరుగులు చెయ్యాలని దేవుణ్ణి
మొక్కుకున్నట్లు నీకు తెలిసిన రైతు ఎవరైనా
వంద బస్తాలు పండించాలని ఎప్పుడైనా మనసారా
కోరుకున్నావా...

..................................................

రెండు గంటలు బ్యాటు పట్టుకోని ఆడిన తను గాడ్ అయితే
నీకు జీవితాంతం బువ్వ పెట్టే రైతన్నకే పేరు పెడతావ్ ?....
దేశాన్ని గెలిపించడానికి కొన్ని బంతులే ఉన్నాయని తెలిస్తేనే,
టెన్షన్ పడి గొంతు తడుపుకుంటావ్.
దేశాన్ని బతికించిన నదులు,చెరువులు కొన్ని మాత్రమే నీళ్లతో
ఉన్నాయనే ఆందోళన నీకు ఉందా?....

..................................................

నీకు ఏ స్టేడియంలో పిచ్ ఎలా ఉంటదో తెలుసుకానీ,
నీ ఊరిలో మార్కెట్టు యార్డు
ఎలాంటి పరిస్థితుల్లో ఉందో తెలుసా....

..................................................

అన్నం తింటూ కూడా....
పాకిస్తానీ టీంని దేశంలో రానియ్యాల వద్దా అని,
నీకు తెలిసిన గొప్పలు ప్రదర్శిస్తావ్.
అసలు నీ చేతిలో ఉన్నది స్వదేశీ బియ్యమో
విదేశీ దిగుమతి బియ్యమో తెలుసా.....

..................................................

ఇండియన్ క్రికెట్ బోర్డో, క్రికెట్ టీమో చేసే తప్పోప్పులన్నీ
ఎప్పటికప్పుడు సమీక్షిస్తుంటావ్.
వ్యవసాయానికి పెట్టింది పేరైనా..
దేశంలో ప్రభుత్వాలు చేసే తప్పుపొప్పులన్నీ అసలెప్పుడయినా
పట్టించుకున్నావా....
ఎవరు ఎప్పుడు ఎంత స్కోర్ చేసారో తెలిసిన నీకు
రోజెక్కడెక్కడ ఎంతమంది రైతులు చస్తున్నారో తెలుసా.....

..................................................

అసలైన పరుగులు తియ్యడం అంటే ఏమిటో నీకు తెలుసా...
ఎప్పుడయినా, గిట్టు బాటు ధరల కోసమో,
విద్యుత్తుకోసమో పోరాటం చేస్తా,
లాఠీ దెబ్బలు తింటూ పరిగెత్తే రైతన్నల
బాధలను చూసావా.....

..................................................

ఏ దేశం బౌలరు ఎలా బాల్ వేస్తాడో తెలిసిన
నీకు రాజ్య, దళారీలు ఎలా రైతులను మోసం చేస్తున్నారో
ఎనాడైనా ఆలోచించావా....

..................................................

పిల్లలకు స్టేడియాలకు తీసుకెళ్ళినట్లు,
చెక్కతో బ్యాట్ మాత్రమే కాదు.
నాగలి పనిముట్లు కూడా చేస్తారని
ఎప్పుడైనా పొలాలకు తీసుకెళ్ళి చెప్పావా...
పిల్లలు తాగే పాలు,మజ్జిగ, వెన్న నిచ్చే జంతువులను
రైతులు పెంచుతున్న విషయం
నీ పిల్లలకు చెప్పావా.......

..................................................

క్రికెటర్లు బూస్టులూ.. కూల్ డ్రింకులు తాగి
ఆరోగ్యంగా ఆడుతున్నారని....
నువ్వు అన్నం తినకుండా బతకగ్గలవా....

..................................................

కామెంట్రీలు వింటూ టీవి లకు అతుక్కు పోయినట్లు
రైతుల గురించి చర్చా కార్యక్రమాలు
ఏనాడైనాచూసావా..?

..................................................

ఎప్పుడు ఎలా ఆడితే
దేశం గెలుపోటముల అవకాశాలున్నాయో
చెప్పగలవ్ కదా!....
మరి ఎప్పుడు ఎలా
దేశం ఆహార పంటల విషయంలో గెలుస్తుందో చెప్పలేవా?

..................................................

ఇండియాని గెలిపించే వాళ్ళను కూడా
బతికించే వాళ్ళ గురించి ఆలోచించు...
ఇండియా గెలవాల్సింది స్టేడియాల్లో కాదు పచ్చని పోలాల్లో...
అందుకు రైతులు నాటౌట్‌గా నిలవాలి
మనం చీర్ లీడర్స్ కావాలి.
మంచి లీడర్స్‌ను ఎన్నుకోవాలి...!

..................................................

" అన్నదాత సుఖీభవ "
"విజయీభవ"...... అని ఆశీర్వదించు..

## జూలై 2న రైతు సదస్సు

**రా.వా ప్రతినిధి, అమరావతి :** రైతుసమస్యలపై జూలై 2 నుంచి 4 వరకు గుంటూరులో రైతు సదస్సు జరగనుందని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కార్యదర్శి కె.వి.వి. ప్రసాద్ తెలిపారు. ఈ సదస్సులో రైతుల అవసరాలను గుర్తించి వాటిని సాధించుకోవటానికి ప్రణాళికను తయారు చేయనున్నారు. దేశం నలుమూలల నుండి నాయకులు ఈ సదస్సులో పాల్గొని చర్చిస్తారని ఆయన తెలిపారు. జులై 7న మామిడికాయల దినోత్సవం సందర్భంగా ఒకరోజు వర్క్‌షాప్‌ను నిపుణులతో నిర్వహించనున్నారు. ఒక చిన్న గ్రామం నుండి రైతులు చేసిన, ధర్నా ఈరోజు మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్,హర్యానా, పంజాబ్, తమిళనాడు, రాజస్థాన్, ఆంధ్రప్రదేశ్‌లలోని రైతులు తమ డిమాండ్లను ధర్నాలు, రాస్తారోకోలు చేపట్టం ద్వారా తమ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లుతున్నారని ప్రసాద్ వెల్లడించారు.

## అధిక ప్యాకేజీ కోరిన మల్లెపూలల రైతులు

**రా.వా. అమరావతి :** రాజధాని అమరావతి మల్లెపూలు సాగుచేస్తున్న రైతులు ఎకరాకు పది లక్షల రూపాయల ప్యాకేజీని కోరారు. భూ సమీకరణతో ప్రభుత్వం అందిస్తున్న పథకాలతో పాటుగా ఎకరానికి లక్ష రూపాయలకు బదులుగా రూ.10 లక్షలు ఇవ్వాలని సి.ఆర్.డి.ఎ. కమీషనర్‌ను కోరారు. దాదాపుగా 1142 రైతులు మల్లెతోట సాగును నవులూరు, నిడమానూరు, బేతపూడి,కురగల్లు గ్రామాలలోని 832 ఎకరాలలో పండిస్తున్నారు. దీంతో 340 మంది రైతులు (380 ఎకరాలు) భూ సమీకరణకు ఇవ్వలేదు. పూలతోటలు సంవత్సరానికి రూ.2 లక్షలు ఆదాయం వస్తుందని, ఈ భూములలో మూడు పంటలు పండించ వచ్చని కమీషనర్ శ్రీధర్‌కు రైతులు వివరించారు. దీనిపై త్వరలో నిర్ణయం తీసుకోగలిగామని ఆయన తెలిపారు. కాగా భూ సమీకరణలో ఇవ్వని భూములను 2013 భూసేకరణ చట్టం ద్వారా తీసుకుంటామని ప్రభుత్వం ఇప్పటికే తెలియచేసింది. ల్యాండ్ పూలింగ్‌లో భూములు ఇవ్వకపోతే గ్రీన్ బెల్ట్‌గా ప్రభుత్వం ప్రకటిస్తే కేవలం వ్యవసాయానికి మాత్రమే ఈ భూములలో చేసుకోవచ్చునని ప్రభుత్వం హెచ్చరిస్తోంది.

## చివరిపైసా వచ్చేవరకు పోరాటం చేస్తాం



**రావా ప్రతినిధి, తాడికొండ :** అగ్రిగోల్డ్ కస్టమర్స్ ఏజంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యాన తాడికొండ గ్రామంలోని చంద్రమౌళి ప్రాంగణంలో ఏజెంట్ల అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి తాడికొండ నియోజకవర్గ అసోసియేషన్ గౌరవఅధ్యక్షులు పచ్చల సాంబశివరావు అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిధులుగా జిల్లా అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు సీ.పి.ఐ జిల్లాప్రధాన కార్యదర్శి జంగాల అజయ్ కుమార్, రాష్ట్ర అసోసియేషన్ అదనపు ప్రధాన కార్యదర్శి బిబి చంద్రశేఖర్‌లు మాట్లాడుతూ అగ్రిగోల్డ్ విషయంలో అసోసియేషన్ ఆద్వర్యంలో అనేక పోరాటాలును నిర్వహిస్తూ చివరి పైసా వచ్చేవరుకు పోరాటం చేస్తామని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బాధితులకి ఇచ్చిన హామీని నెరవేర్చకుంటే పోరాటం ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జీవీ రాజు, కాబోతు ఈశ్వరరావు , చింతరాల కోటేశ్వరావు, అసీఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.వి.సుబ్బారావు .కిషన్ లాల్ నూతక్కి రవి ఏంజెంట్లు కస్టమర్లు పాల్గొన్నారు.

## రోగులపై జీఎస్‌టీ పిడుగు

**(మొదటిపేజీ తరువాయి)**

చేస్తున్న 9 శాతం పన్ను స్థానే జులై ఒకటి నుంచి 12 శాతం జీఎస్‌టీని వసూలు చేయనున్నారు. దీంతో అత్యవసర ఔషధాల జాతీయ జాబితాలో చేరిన హెపారిన్,వార్ఫరిన్, డిల్టియాజెమ్,డైజీపామ్,ఇబూప్రొఫీన్, ప్రొప్రనోలాల్,ఇమాటినిబ్ తదితర ఔషధాల ధరలు 2.29 శాతం వరకు పెరగనున్నాయి. ఈ ఔషధాలను వినియోగిస్తున్న వారందరి మీదా జీఎస్‌టీ అదనపు భారాన్ని మోపుతోందని వేరుగా చెప్పనవసరం లేదు. కాగా, షెడ్యూల్డు ఔషదాల్లో కొన్నింటి మీద ఎక్సయిజ్ సుంకం మినహాయింపు ఉంది. ఎక్సయిజ్ సుంకం మినహాయింపు లేని షెడ్యూల్డు ఔషధాల గరిష్ట చిల్లర ధర(ఎంఆర్‌పీ) ప్రాతిపదికగా ఎక్సయిజ్ సుంకాన్ని విధిస్తారు. దీనికిగాను ఇపుడు అమల్లోవున్న సీలింగు ధర మీద 0.95905 పాక్షిక భాగాన్ని సుంకంగా వసూలు చేయనున్నారు. జీఎస్‌టీ వర్తించే అన్ని రకాల ఔషధాలకూ ఇది ప్రత్యేకమని నేషనల్ ఫార్మస్యూ టికల్ ప్రైసింగ్ ఆథారిటీ (ఎన్‌పీపీఏ) తెలిపింది. జీఎస్‌టీ పన్ను పరిమితి పెరిగిన నేపథ్యంలో ఎంఆర్‌పీ మీద అనుమతించిన 10 శాతాన్ని మించి ధరలు పెరిగినట్లయితే అలా పెరిగిన భారాన్ని ఔషధ కంపెనీలే భర్తీ చేసుకోవాలని ఎన్‌పీపీఏ స్పష్టం చేసింది. జీఎస్‌టీ అమలు సజావుగా సాగిపోతుందని ఆశిస్తున్నట్లు ఎన్‌పీపీఏఛైర్మన్ భూపిందర్ సింగ్ మీడియాకు తెలిపారు. జీఎస్‌టీ కారణంగా దేశంలో ఔషధ లభ్యతలో ఇక్కట్లు ఎదురుకావని ఆయన ఆశాభావం వెలిబుచ్చారు. పన్ను రేటు తగ్గుదల కారణంగా ఒనగూరే మిగులును వినియోగదారులకే చేర్చాలని జీఎస్‌టీ నిబంధనావళి నర్దేశిస్తోందని ఎన్‌పీపీఏ తెలిపింది.

## హెడ్ పోస్టాఫీసుల్లో 800 పాస్‌పోర్టు కేంద్రాలు

**భువనేశ్వర్ :** మరో రెండుళ్లల్లో దేశవ్యాప్తంగా 800జిల్లాల హెడ్‌పోస్టాఫీసుల్లో పాస్‌పోర్టు సేవా కేంద్రలను ప్రారంభించాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించింది ప్రజల కోసం సౌకర్యాలను పెంచాలని ముఖ్యంగా మారుమూల ప్రాంతాల ప్రజలకు అన్ని వసతులు కల్పించాలన్న ఉద్దుశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు ప్రకటించింది ఈ ఏడాది 150 పోస్టాఫీసుల్లో పాస్‌పోర్టు సేవా కేంద్రాలు ప్రారంభమౌతున్నాయి రెండేళ్లలో అన్ని జిల్లాల్లో మొత్తం 800 జిల్లా పోస్టాఫీసుల్లో పాస్‌పోర్టు కేంద్రాలు అందుబాటులోకి వస్తాయి. అని విఊదేశీ వ్యవహారాల శాఖ మంత్రి వీకే సింగ్ వెల్లడించారు ఏ ఒక్కరు కూడా పాస్‌పోర్టు కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఈ మేరకు నిర్ణయించాం దేశంలోని మారుమూల ప్రాంత ప్రజలు పాస్‌పోర్టు పొందేందుకు నానా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు పాస్‌పోర్టు నేపథ్యం అన్ని సమస్యలను తీర్చి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేసేందుకే ఈ సేవా కేంద్రాలను అందు బాటులోకి తెస్తున్నాం అని అన్నారు విదేశీ వ్యవహారాల శాఖ పోస్టల్ డిపార్ట్‌మెంట్ సంయుక్త కృషితోనే ఇది సాధ్యమౌతున్నట్టు ఆయన తెలిపారు ఇప్పటికే దేశంలోని అనేక ప్రాంతాల్లోని హెడ్ పోస్టాఫీసుల్లో పాస్‌పోర్టు సేవా కేంద్రాలను ప్రారంభించామన్నారు పాస్‌పోర్టు సేవలను అందించేందుకు జిల్లా హెడ్ పోస్టాఫీసులు ఫ్రంట్ ఆఫీసులుగా వ్యవహరిస్తాయని సింగ్ చెప్పారు తొలుత చేపట్టిన రెండు పైలెట్ ప్రాజెక్టులు విజయవంతమైతే దీనిని దేశవ్యాప్తంగా అమలు చేయాలన్న యోచనలో కేంద్రం ఉంది మధ్యవర్తులు దళారీలతో పనిలేకుండా పాస్ పోర్టులు పొందే ప్రక్రియ పారదర్శకంగా సాగుతుందన్నారు.



మల్లెల శ్రీనాధచౌదరిని సన్మానిస్తున్న సర్పంచ్ జ్ఞానానందం



పాస్టర్ కాంతారావును సన్మానిస్తున్న శ్రీనాధచౌదరి



శ్రీనాధచౌదరితో లూథరన్ చర్చి కమిటీ సభ్యులు

# ఐనవోలులో లూథరన్ చర్చి ప్రారంభోత్సవం

**రా.వా.ప్రతినిధి, రాయపూడి :** ఐనవోలు గ్రామంలో ఆంధ్రా ఇవాంజిలికల్ లూథరన్ చర్చిని ఈ నెల 9న పున:ప్రతిష్ఠించారు. ఈ దేవాలయాన్ని 1949 మార్చి1లో స్థాపించారని దేవాలయ అధ్యక్షుడు వలపర్ల జ్ఞానానందం తెలిపారు. అయితే దేవాలయం పాతదికావడం, చాలకపోవడంతో మూడేళ్ల క్రిందట దేవాలయాన్ని పున: నిర్మించాలని భక్తులు సంకల్పించారు. మాజీ మంత్రి డొక్కా మాణిక్య వర ప్రసాద్ నూతన భవనానికి శంకుస్థాపన చేసారు. దాత మల్లెల శ్రీనాధచౌదరి, గ్రామంలోని భక్తులు, ఇరుగు పొరుగు గ్రామస్తుల సహాయ సహకారములతో దేవాలయాలన్ని పున: నిర్మించామని చర్చి అధ్యక్షులు తెలిపారు. నూతన ఆలయంలో ప్రతి ఆదివారం 200 మంది వరకు ప్రార్ధన జరుపుకునే



కార్యక్రమానికి హాజరైన ఐనవోలు సర్పంచ్, భక్తులు

వీలుందని పాస్టర్ జి. కాంతారావు తెలిపారు. నిర్మాణంలో స్థానికులు భాగస్వామ్యం అయినందుకు సంఘ పెద్దలు ధన్యవాదాలు తెలిపారు. చర్చిప్రతిష్టాపర్వదినం సందర్భంగా మల్లెల శ్రీనాథ్ చౌదరి మాట్లాడుతూ దేవాలంయంలోని క్రీస్తుబోధనలకుఅనుగుణంగా కష్టపడే మనసతత్వం పెంపొందించుకోవాలని, విద్యార్థులు మంచి అలవాట్లు నేర్చుకుని ఉన్నత జీవితం గడపాలని ఆయన ఆకాంక్షించారు.గ్రామస్తులకు ఎలాంటి సహాయ సహకారాలైనా అందించటానికి ముందుంటానని శ్రీనాథ్ చౌదరి భరోసా ఇచ్చారు. చర్చి ప్రారంభోత్సవం సందర్భంగా మల్లెశ్రీనాథ్‌చౌదరి భక్తులందరికి స్వీట్లు పంపిణీచేసి, చర్చి సంఘ సభ్యులకు నూతన వస్త్ర బహూకరణ చేశారు. చర్చిని చక్కగా అభివృద్ధి చేయాలని, ఏసు క్రీస్తు శాంతి,ప్రేమతత్వాలు ఇక్కడినుంచే రాజధాని ప్రాంతం అంతటా వ్యాప్తి చెందాలని ఆయన ఆకాంఒక్షించారు.

# 'తోఫా'లో నాణ్యత పాటించాలి

## జిల్లా కలెక్టర్ కోన శశిధర్



**రా.వా ప్రతినిధి-గుంటూరు :** రంజాన్ మాసంలో పంపిణీ చేసే రంజాన్ తోఫాలో నాణ్యత ప్రమాణాలు పాటించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ కోన శశిధర్ అన్నారు స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని సివిల్ సప్లయిస్ గూడెంలో తనిఖీలు నిర్వహించారు రంజాన్ తోఫాలో భాగంగా ఇచ్చే గోధుమపిండి, పంచదార సేమియా నెయ్యి పాకెట్లలో నాణ్యత ప్రమాణాలను తూకం పరిశీలించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు చంద్రన్న రంజాన్ తోఫాను రేషన్‌కార్డు కలిగిన ముస్లింలకు రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేసే కార్యక్రమాన్ని ఈ నెల 19 నుంచి ప్రారంభిస్తున్నామన్నారు ఇప్పటికే జిల్లాలో ఉన్న ఎమ్ఎల్ఎస్ పాయింట్లకు సరుకు రావటం జరిగిందన్నారు.జిల్లాలోని అన్ని మండలాలలో ఉన్న రేషన్ షాపులకు రంజాన్ తోఫా పంపిచటం జరుగుతుందన్నారు. జిల్లాలో ఉన్న 1.83 లక్షల కుటుంబాలకు తోఫా అందజేయడం జరుగుతుందన్నారు. సివిల్ సప్లయిస్ అధికారులు రెవెన్యూ అధికారులు ఎమ్ఎల్ఎస్ పాయింట్ల దగ్గర నుంచి రేషన్ షాపుల వరకు ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు నాణ్యతలో ఎక్కడ తేడా వచ్చిన స్టాకు అంతా సప్లయిర్స్‌కు పంపించడమే కాకుండా వారిపైతగు చర్చలు తీసుకోవటం జరుగుతుందన్నారు పంపిణీదారుల నుంచి లారీలో వచ్చే సరుకును క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులకు ఆదేశించారు. గోదుమపిండి నాణ్యతలోనే కొంచం అనుమానంగా ఉందని దీనిపై మంత్రితో మాట్లాడతానని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జేసీ కృతికా శుక్లా సివిల్ సప్లయిస్ డీఎం మంజుభార్గవి, అధికారులు రవీంద్ర, ఫణీకుమార్,త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

### భుజంపై తండ్రిచేయి ఉంటే

# 'శక్తిమంతుడు'



**18న ఫాదర్స్‌డే సందర్భంగా**

**త**న కలెక్టర్ కొడుకును చూడడానికి ఛాంబర్ లోకి వెళ్ళాడు ఓ తండ్రి. కలెక్టర్ ఐన తన కొడుకు భుజం మీద చేయి వేసి "ప్రపంచం లో అత్యంత శక్తివంతుడు ఎవరు?" అని అడిగాడు. అప్పుడు ఆ కలెక్టర్ సమాధానమిచ్చాడు ప్రపంచంలో అత్యంత శక్తి వంతుడిని నేనే అని సమాధానంచెప్పాడు. ఆ తండ్రి ముఖం పాలిపోయింది. మా నాన్నే ప్రపంచంలో అత్యంత శక్తివంతుడు అనే జవాబు వస్తుందని ఆశించాడు. నిరాశగా వెనక్క తిరిగి ఛాంబర్ లోనుంచి బయటకు వెళ్తూ మరొక్కసారి ఆలోచించమన్నాడు. అప్పుడు ఆ కొడుకు మానాన్నే ప్రపంచంలో అత్యంత శక్తివంతుడు అని బదులిచ్చాడు. ఆశ్చర్యంతో తండ్రి అన్నాడు.. ఇంతకు ముందు నిన్ను నీవే శక్తివంతునిగా చెప్పావు, ఇప్పుడేమో నన్ను శక్తివంతుడు అంటున్నావేం అన్నాడు. నాన్నా అప్పుడు నీచేయి నాభుజం మీద ఉంది. అందుకే అప్పుడు నేనే శక్తివంతమైన వాడ్ని. ప్రపంచంలో ఏకొడుకు భుజంమీద తండ్రి చేయి ఉంటుందో ఆకొడుకే అత్యంత శక్తివంతుడు కాదా నాన్నా? తండ్రి కళ్ళలో నీళ్ళు! తోటలో నాటిన విత్తు మొలకెత్తడం సహజం. ఆ విత్తును మొలకగా, చెట్టుగా మహావృక్షంగా మలచడం తోటమాలి గొప్పదనం. విత్తులాంటి వాడు కొడుకైతే మహా వృక్షంగా మలిచే తోటమాలి నాన్న! నాన్నకు ప్రేమతో....

– బోస్

### మలివిడతలో

# మరో 14వేల ఎకరాల భూసమీకరణ

## ఫోస్టర్ అండ్ పార్టనర్స్ కన్సార్టియంకే నిర్మాణ బాధ్యతలు
## సీఆర్‌డీఏ సమీక్షలో సీఎం చంద్రబాబు వెల్లడి

**రా.వా ప్రతినిధి-అమరావతి :** రాజధాని నిర్మాణ నిమిత్తం మలివిడతలో మరో 14వేల ఎకారాల భూమిని సమీకరించాలని సీఆర్‌డీఏ సమావేశంలో నిర్ణయించారు. సచివలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన సీఆర్‌డీఏ 10వ అథారిటీ సమావేశం జరిగింది. ఈసమావేశంలో రాజధాని ప్రాంతంలో అత్యంత కీలక నిర్మాణమైన అంతర్‌వలయ రహదారి నిర్మాణం కోసం జూలై తర్వాత రెండోదశ భూసమీకరణకు సిద్ధమవ్వాలని సీఎం సూచించారు. స్టార్ హోటల్స్ కోసం బిడ్డింగ్ పద్ధతి కాకుండా ప్రపంచ ప్రసిద్ధి చెందిన 15 సంస్థలతో సంప్రదింపులు జరిపి వారు అమరావతి వచ్చే విధంగా కార్యాచరణ రూపొందించాలని సీఎం సూచించారు ప్రస్తుతం 918 ఎకరాల్లో నిర్మిస్తున్న పరిపాలనా నగరం ఫోస్టర్ ప్లస్ పార్టనర్స్ అండ్ కన్సార్టియం మాస్టర్ ప్లాన్ డిజైన్ తీసుకోవాలని సమావేశంలో నిర్ణయించారు. మొత్తం 48లక్షల చదరపు అడుగులకు పైగా విస్తీర్ణంలో నిర్మించబోయే సచివాలయం శాఖాధిపతుల కార్యాలయ భవంతుల ఇంటిగ్రేటెడ్ డిజైన్‌డెవలప్‌మెంట్ కోసం ఆర్కిటెక్టుగా ఫోస్టర్ అండ్ పార్టనర్స్ కన్సార్టియంను ఎంపిక చేస్తూ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు.బిడ్డింగ్‌లో మొత్తం 3 సంస్థలు పోటీపడగా దీనిని ఎంపిక చేశారు .




మంచికాపరి లూథరన్ దేవాలయ ప్రతిష్ట మహోత్సవానికి విచ్చేసి
చర్చిని ప్రతిష్టించి, ఆశీర్వదించిన
ది. మోస్ట్‌రైట్ రెవ. కె.ఎఫ్ పరదేశిబాబుగారికి
మోడరేటర్, బిషప్,ఇ.ఎల్‌సీ
ది మోస్ట్‌రైట్ రెవ.. సీఎచ్.ఎలియా గారికి
బిషప్ మధ్యను గుంటూరు సినాడ్
ముఖ్య అతిథులుగా విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన
గౌ..శ్రీ తెనాలి శ్రావణ్‌కుమార్ గారికి
M.L.A తాడికొండ నియోజకవర్గం
చర్చి నిర్మాణానికి వితరణ, శుభాశీస్సులు అందచేసిన
గౌ..శ్రీ మల్లెల శ్రీనాధ్ చౌదరి గారికి
కరస్పాండెంట్, శ్రీరామకృష్ణ హిందూ హైస్కూల్,అమరావతి
కార్యక్రమాన్ని విజయవంతం చేసిన
గౌ..శ్రీ లాంప్రకాష్ గారు
నాగార్జున యూనివర్సిటీ మాజీ డిప్యూటీ రిజిస్ట్రార్
గౌ..శ్రీ వల్లపర్ల జ్ఞానానందం గారు
సర్పంచ్, ఐనవోలు
గౌ..శ్రీ పాలకాయల అర్జునరావు గారు
ఉపసర్పంచ్,ఐనవోలు
గౌ..శ్రీ పోతురాజు శ్రీనివాసరావు గారు
M.P.T.C తుళ్ళూరు మండల ఉపాధ్యక్షులు
మరియు నిర్మాణ.ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో సహాయ సహకారాలు అందించిన బెజవాడ నరేంద్రబాబు. పానకాల గోపాలరావు (టీడీపీనేత) మొపవాటి వీరయ్య సవరం వీరయ్య. వల్లపర్ల మనోహర,మిక్కిలి నాగేశ్వరరావు. మిక్కిలి శేషగిరి,మిక్కిలి కోటయిన,వల్లపర్ల జకరయ్య,కర్రి ఏబూ, కూరపాటి సాంసోను, కంచర్ల నాగేంద్రబాబు. కర్రి వీరస్వామి వల్లపర్ల ప్రకాశరావు. సంఘ. చర్చి సభ్యులుకు. స్థానిక రైతులకు.
దైవాశీర్వాదాలు అందచేస్తూ, కృతజ్ఞతలు తెలుపుతూ....
రెవ.జి.కాంతారావుసంఘకాపరి, వల్లపర్ల జ్ఞానానందం సంఘ అధ్యక్షుడు ఐనవోలు


Printed by Pattan Hussain Khan, published by Pattan Hussain Khan on behalf of Vastitude media pvt ltd.and printed at Jagathi Publications Ltd.
D.No: 5-625,Vadlapudi road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur District, AP. publised at Guntur. Editor: Pattan Hussain Khan,
Ph: 9440662699, Email: info@rajadhanivartalu.com, RNI No. APTEL / 2015 / 66622. Postal Regd. No.GTR/84/2016-18